576

576/52






REGD. BOOK PACKET

RASTRA PRARAMBHA VIDYA


1952

FROM RAMA & Co., PUBLISHERS and BOOK SELLERS etc. Head Office ELURU.





విషయసూచిక



ఆంధ్రరాష్ట్ర

ప్రారంభవిద్య

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 41] ఏలూరు, మే 15 [సంచిక 2



వివరణము :

ధ్యానమనఁగా భావము యొక్క సూక్ష్మావస్థయే. భావమన్నిటియందును ప్రవేశింపఁ గలదు. ఏవియో ఒకటి అడ్డుతెరలు ఉండుటయే భావమునకు గోచరము గాకుండుటకుఁ గారణము. మన స్వభావమంతయు చాంచల్యముగఁ గాక, నిజముగ శాంతిఁబొందినపుడే భగవత్సందర్శనయోగ్యమగు నేకాగ్రత మనకు సిద్ధించును. మనము భగవంతుని సందర్శించినపుడు మన సత్యకృత్యములందు ఆ దివ్యభావములే పొడగట్టుచుండవలెను.

సంకీర్తనము :

హే సర్వాంతర్యామీ! నా ధ్యానమంతయు నీయందనే కేంద్రీకరింపఁబడును గాక!
నిన్ను జూచెడిమార్గమున నెట్టి నిరోధము నాకు లేకుండ నుండును గాక!
నీవు సర్వోపగతుండవని నే నెఱుంగుదును గాక!

స్వామి రామతీర్థ.

ప్రబోధగీతం

శ్రీ ఘండికోట నరసింహమూర్తి

1. ఓపల్లెలోపల – పిల్లలారా!
చల్లగా మీరు – సాగుచున్నారా!
చంపకండీ పిల్లలారా! ఓపల్లె॥

2. పల్లె బలపం చేతికిచ్చి
మెల్ల మెల్లగ చిన్నపిల్లల
బడికి పంపుదు
చదువుకోసం॥ ఓపల్లె॥

3. పంటపొలాల ఎత్తుకోసుకుంటు
[illegible]
[illegible]
[illegible]

4. చిన్నపిల్లల నింటనుంచి
కలబోలిగ సాకుచెప్పిన
తప్పించక జరిమానాలు
తప్పుచేసిన నారికేల ॥ఓపల్లె॥

5. భూమిపొరలు – మీరుమా పిల్ల
[illegible]
[illegible]
[illegible]

[illegible]

బ్రాంచీలు : గుంటూరు, రాజమండ్రి, ఏలూరు, తెనాలి, విజయనగరము.

బాలగీతాలు

'నిరంజని'

రైలుబండి

రైలుబండి - రైలుబండి
అదుగదుగో - రైలుబండి
ఒస్తున్నా దొస్తున్నా
దదు గదుగో - రైలుబండి -

బరువెక్కిన తనదేహం
బరబరబగ ఊడ్చుకుంటు
పరుగులతో-ఉరకలతో
త్వరత్వరగా - వడివడిగా -

ఇవటిల్లిన హృదయంతో
ఇనుపదారి త్రొక్కుకుంటు
గుప్పుగుప్పు పొగ గ్రక్కుతు
చప్పుడుతో - రొప్పుకుంటు
ఒస్తున్నా దొస్తున్నా
దదు గదుగో రైలుబండి-

* * *

ఒచ్చేస్తున్నానంటూ
ఒక్క కేక వేసింది
రమ్మంటూ ఊగుకుంటు
రంయిన రెక్క వాలింది

* *

ఒచ్చేసిం దొచ్చేసిం
దిదుగిదుగో రైలుబండి
ఒచ్చి పాప మలసటతో
ఒక్కసారి నిలబడ్డది

ఎక్కడనుం చొస్తోందో
ఎంతదూర మేగాలో
కడుపునిండ నీరుత్రాగి
కదలిక మొదలెట్టింది

విసుగెక్కిన హృదయంతో
విధిలేక కేకవేసి
బరువెక్కిన దేహంతో
బయలుదేరి పోతున్నదం.

పోతున్నది పోతున్నది
రైలుబండి రైలుబండి
అదిగదుగో రైలుబండి
పోతున్నది పోతున్నది.

బేసిక్ విద్య - రాజకీయ పక్షములు

(సర్వహక్కులు రచయితవి)

రచన.— కాకరపర్తి కామేశ్వరశాస్త్రి; బేసిక్ టీచర్ — ఖండవిల్లి

"ప్రస్తుత పరిపాలకులు గాంధిజీ అనుచరులు గావున యీ విద్యావిధానము సమర్థించు చుండిరి గాని యీ ప్రభుత్వము మారినచో మరి యే యితర ప్రభుత్వము ను దీని నభిమానింపగలరు" అను అభిప్రాయము పలువురిలో ప్రబలినది. మన రాష్ట్రమునకు సంబంధించినంతవరకు ఇటీవల యెన్నికలలో కాంగ్రెస్ విక్కాలీ అపజయమును పొందిన తరువాత పై యభిప్రాయమింకను బలపడినది.

ఐతే యీ బేసికే విద్యను ఒక్క కాంగ్రెసు పార్టీ తప్ప మరి యే యితర రాజకీయపార్టీ అభిమానింప జాలదా? మరి ఆ పార్టీలు కోరు విద్యావిధానమేది ఏమిటిది? బేసిక్ విద్యకు ఆ యా పార్టీలు యెంత వరకు సుముఖములు? మొదలుగాగల విషయములను చర్చింతము.

మనదేశమున ప్రధానపార్టీయైన కాంగ్రెసుపార్టీకి యీవిధానము ఇష్టమేకదా! దానినుండి యిటీవలనే వేఱుపడిన "కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ" సృష్టికర్త ఆచార్య జె. బి. కృపలానీ "నయీతాలీము విద్యావిధానము దేశమునకు మిగుల ప్రయోజనకారి మనదేశమునకు నిర్మాణాత్మకమైన జీవితవిద్య కావలసియున్నది" అని సెలవిచ్చియున్నారు. ఆ పార్టీయేమను గాక ఆ పార్టీ గాంధీజి నిర్మాణ కార్యక్రమమును ఆచరణలో పెట్టుటకు వుద్భవించినది. అంతేకాక శ్రీ కృపలాని గారు బేసిక్ విద్యనుగూర్చి ప్రచారముచేసి, అనేక గ్రంథములు వ్రాసియున్నారు. కావున నీ క్రొత్త విద్యా విధానము అత్యంత ప్రీతిపాత్రమనుటలో సందేహ ముండనక్కరలేదు.

అఖిలభారత సోషలిస్టు పార్టీనాయకుడు "శ్రీ జై ప్రకాశ్ నారాయణ" గారుకూడ "విద్య మనదేశములో తక్కువగుటకు కారణం మనదేశవిద్యా విధానము లోపభూయిష్టముగాను సహాయకారి కాకపోవుటయే! కావున మనదేశములో నిరక్షరాస్యత నిర్మూలనమై దేశీయులందరు అక్షరాస్యులు కావలయును. వ్యక్తిని స్వయంపోషకునిగా తయారుచేయు విద్య మనకత్యవసరము" అని ఉద్ఘాటించియున్నారు.

ఇటీవలనే "కృషికేలోక్ పార్టీ" నిర్మించిన "ఆచార్య యన్. జి. రంగా" గారు న్యూఢిల్లీనుండి 8-9-1951 తేదీని ఒక ప్రకటనచేస్తూ "వ్యవసాయ కుటుంబాల ప్రాతిపదికగా నిర్మింపబడిన ప్రాథమిక విద్యావిధానాన్ని అమలు జరపాలి. ప్రస్తుత విద్యావిధానం యువకులను మనదేశ ప్రధానవృత్తియైన వ్యవసాయమునకు అనర్హులనుగా చేయుచున్నది." అని నుడివియున్నారు.

(ఆంధ్రప్రభ 11-9-1951)

కమ్యూనిస్టుపార్టీ వారుకూడా ప్రస్తుత విద్యావిధానము కమ్యూనిస్టు విధానమునకు భిన్నమైనదనియు, దీనిని సంస్కరించి నిర్మాణాత్మకమైన విద్యావిధానమును ప్రవేశపెట్టవలెననియు, తమ పార్టీ ఆ యభిప్రాయమునకు చెప్పనుందురు.

రాజకీయపార్టీలే కాక పార్టీల కతీతులైన పూజనీయులు ఆచార్య వినోబా భావే, రామేశ్వరీ నెహ్రూ, స్వామి సీతారాం, మొదలగు గాగల సర్వోదయసిద్ధాంత ప్రచారకులు కూడ యీ విద్యావిధానముపట్ల మిక్కిలి సుముఖులై యున్నారు.

మనదేశమందలి యే పార్టీయైనను నేటి విద్య, కుల, మత, వర్గ భేదములు లేని వ్యవస్థను నిర్మింపగల ప్రాథమిక విద్యావిధానము, వినయము నేర్పునట్టి విద్యయు, కోరుచున్నందున యీ విద్యావిధానమును ప్రతి రాజకీయపార్టీయు అభిమానించి ప్రోత్సహించి కార్యరూపమున పెట్టవలసి యున్నది.

ఈ విద్యావిధానము విద్యార్థులను పాఠశాల కాకర్షించుట కెట్లు తోడ్పడగలదు?

ప్రాథమిక పాఠశాలలో పాఠ్యాంశములను విద్యార్థులకు బోధించుటకు నేటి ఉపాధ్యాయులు కష్టపడుచున్నారు. వారి వారి విద్యార్థుల పాఠములపైననే ఆధారపడియున్నారు! అట్టి యిబ్బంది పాఠశాలకు రాని బాలబాలికలకు ఈ క్రొత్త విద్యావిధానమును ప్రవేశపెట్టి వారిచే యెక్కువగా పరిశ్రమ చేయించుచు, విద్య నేర్పుచో అసలే బడికిరాని భయము కూడా వాలాయించి వుపాధ్యాయు సోమరులగుదురు.

కాని విజ్ఞానశాస్త్రము ననుసరించి మంచి నచో బాలబాలికలకు తాము స్వయముగాచేసి.

చూపిన విషయములకు సంబంధించిన జ్ఞానము చిరస్థాయిగా నుండునని మనకు తెలియుగలదు. అంతే కాక ఈ విధానము బాలురకు వుత్సాహమును కలిగించి, వారిని పాఠశాలకాకర్షించును. అదియునుగాక మనదేశములోని అధికసంఖ్యాకుల తల్లిదండ్రులు కడుపేదలై తమబిడ్డలను పోషింపలేక, విద్యాబుద్ధులు గఱపింప నశక్తులై వారిని పశువులకాపు, మొదలగు పనులకు వినియోగించి, విద్యయొక్క ప్రాశస్త్యము, ఆవశ్యకత, గ్రహించినను తమబిడ్డలనుపాఠశాలకుపంపజాలకున్నారు. బేసిక్ విద్యావిధానమునందు విద్యార్థి కేవలము చదువేగాక జీవితనిర్వాహణకు వలయు పరిశ్రమలను నేర్చుకొనును. కావున అతడు ఉడిమాని, యితరపనులుచేసి, సంపాదించు ధనమును తనవిరామకాలములో తాను నేర్చిన పరిశ్రమవలన సంపాదించుచు, విద్య నేర్చుకొనవచ్చును. అదియునుగాక ప్రధానపరిశ్రమవలన పాఠశాలకువచ్చిన ధనములో పేదవిద్యార్థులకు భోజనసదుపాయములు సమకూర్చవచ్చును.

విద్యార్థి ఏదోయొక పరిశ్రమయందు ప్రజ్ఞనార్జించుచుండుటచే వారి తల్లిదండ్రులకు ఉత్సాహము కలిగి, వారిని సక్రమముగా పాఠశాల కనుపుదురు. ఇది పలుచోట్ల ప్రయోగములుచేసి చూచిన తదుపరి గ్రహించినవిషయము.

కొందరు విమర్శకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమసంతానముచే పుడిపించుట, పంటలనెత్తించుట, మొదలగుపనులు చేయుట కిష్టపడక వుపాధ్యాయునిపై ఒత్తిడి చేయుట, తమ సంతానమును బడికి పంపకపోవుట, మొదలగుసమస్య లేర్పడును ” అని అందురు. కాని ఈ పైఅభిప్రాయములు కలుగుటకు కారణము యీ విధానము యేదో నెనుభూతము వంటిదని మనసోదర ఉపాధ్యాయులు భయపడుటతక్క వేరు కాదు.

ఇట్టి సమస్యలు మొదట వుత్పన్నమైనను తరువాత క్రమక్రమముగా సమసిపోవును ఇందుకుతార్కాణము, విద్యార్థులను గ్రామసేవా కార్యక్రమములకు గొంపోయినప్పుడు వారి తల్లిదండ్రులు చూచి సంతసించి ప్రోత్సహించుటయే ! ఇదియును అనుభవము వలన గ్రహించిన విషయమే !

ఈ విద్యా విధానములో విద్యార్థి 7 సం॥ లు మొదలు 14 సం॥ ల వరకు నిర్బంధముగా చదువవలయును. 14 సం॥ పూర్తియగు సరికి ఆ విద్యార్థికి భావిజీవితములో స్వతంత్రముగా జీవించు శక్తియే గాక ప్రస్తుత ఆచరవహారపు విద్యార్థికి కలుగుజ్ఞానము కూడ కలుగగలయును.

ఐతే ఏడుసంవత్సరముల వయస్సు వచ్చువరకు విద్యార్థి తనగృహ బంధు, సంఘములద్వారా జ్ఞానము నార్జింపవలయును. లేనిచో అట్టివారిని పిల్లలకు యేర్పాటు చేయబడిన ప్రీబేసిక్ పాఠశాలలో చేర్చవచ్చును.

ఈ విద్యా విధానము వ్యయమూలకమా ?

“మామూలుగా యే వుపకరణములును కోరకయే చదువుచెప్పుచున్న ప్రస్తుత పాఠశాలలు నిర్వహించుటకే ప్రభుత్వము చాలయిడుమల గడుచుచున్నదే! అటువంటప్పుడు యెంతో సామగ్రి విశేషముగా వుడిసరుకులు, కావలయునుగదా ! ఈవిధాన మెంతవరకు జయప్రదము కాగలదు ?” అను సంశయమును పలువురు వెలిబుత్తురు.

కాని యీ విధానపు మూల సూత్రముల నవగాహనము చేసుకొన్నచో యీ సందేహము నివృత్తి యగును.

అదియునుగాక యీ విధాన సృష్టికర్తయైన పూజ్యబాపూజీ “ఏపాఠశాల నిర్వహణమున కగు ఖర్చు (ఉపాధ్యాయుల జీతములతోసహా) ఆపాఠశాలయే సంపాదించుకొనవలయును. అప్పుడేమనకు రామరాజ్యము సిద్ధించునట్లు లెక్క” అని సెలవిచ్చియున్నారు. ఈ ఆశయము నెఱవేరుట కష్టమని మనకు తోచవచ్చును. కాని “వార్ధా” మొదలగు కొన్నిచోట్ల ప్రయోగములుచేసి చూచినప్పుడుయిట్లు చేయుట సులభమని గ్రహింపబడినది.

ఈ ఆశయము నెఱవేఱ వలయునన్న వుపాధ్యాయులు పాఠశాలనే తమజీవిత సర్వస్వముగా నెంచి ఆదర్శ జీవనులై, యీ విధానమునందు పవిత్ర భావముగలవారై యుండవలయును.

ఐతే యిట్టి విద్యావిధానము జయప్రదము కావలయునన్న ప్రభుత్వమువారు విద్యాబోధన శక్తి యనునది చిత్రలేఖనము మొదలుగా గలకళలవలె భగవద్దత్తమని గ్రహించి, ఎవరింబడితే వారినిగాక ఆ శక్తిగలవారినే యెంచుకొనినప్పుడుగాని పూర్తిగా జయప్రదము కాజాలదు. రాబోవు వ్యాసమునందు ఈ విద్యావిధానము వలన విద్యార్థులు భావిజీవితములో సత్పౌరులెట్లుకాగలుగుదురు అను విషయమును గూర్చి చర్చింతము.

జై హింద్.

8 వ తరగతి పబ్లికు పరీక్షలు—సమీక్ష 1952

I. తెలుగు : ఈ ప్రశ్న పత్రములో కవి జీవితమును గూర్చి ఒక ప్రశ్నయైన నుండిన సమంజసముగానుండి యుండును. విద్యార్థులు యీ విషయములో నిరుత్సాహము పొందిరనియే చెప్పవచ్చును. (2) పాదభంగము లేకుండా రెండుపద్యములు వ్రాయమనటకంటె ఒక పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుమనియు, ఇంకొక పద్యమునకు కఠినపదార్థములుగాని, దండాన్వయముగాని, వ్రాయుమనియు ప్రశ్నించిన విద్యార్థుల జ్ఞానమును కొంతవరకు పరీక్షించినట్లుండి యుండును, (3) భాగవతభాగమగు "శ్రీకృష్ణజననము" పై $6\frac{1}{2}$ మార్కులకే ప్రశ్నలు వేయబడినవి. మరికొంత ఎక్కువ ప్రాధాన్యమిచ్చిన (ఏకలవ్యుడు-12; నీతి పద్యములు-14 మార్కులవలె) బాగుండును. 4 వ్యాకరణాంశములతో గద్యభాగము యొక్క 45 మార్కులలో 26 మార్కులు శ్రీరామానంతరకథకే వినియోగించుట అసమంజసము. 5 సదర్థములన్నింటిని శ్రీరామానంతర కథనుండియే యొంచుట విద్యార్థులను నిరుత్సాహపర్చుటకే యున్నట్లున్నది. మిగిలిన పాఠములనుండికూడ యొంచిన బాగుండెడిది. 6 వ్యాకరణాంశములు 20మార్కులకు బదులుగా 19 మార్కులకే యీ యబడినవి. 7 నిర్బంధ వ్యాస మొకటియుండగా, పాఠ్య భాగము నుండి గూడ 15 పంక్తుల వ్యాసమిచ్చుటవలన నిర్ణీత కాలము చాలదని చెప్పవచ్చును. 8 వ్యాసములలో మొదటి రెండును కొంత రాజకీయములకు సంబంధించి యున్నవి. అందులో నొకటి విద్యావిషయకమగు వ్యాసముండినచో విద్యార్థుల భావికిగూడ యుపయోగపడి యుండును మొత్తముపై ప్రశ్నపత్రము ఒక మాదిరిగానున్నదని చెప్పవచ్చును.

II. చరిత్ర : బ్రిటిషు యుగమునకే యింకను ఎక్కువ ప్రాధాన్యమిచ్చుట కంటె ప్రస్తుత కాలపు రాజకీయాంశములనుగూర్చి ప్రశ్నించిన ఆదర్శవంతముగానుండి యుండును. స్కెచ్ మ్యాపును గీయుమనుట—అనుభవములేని ప్రైవేటు విద్యార్థులకు చిక్కులుకల్గించినవి. స్కెచ్ మ్యాపును సప్లయిచేసి అక్బరు సామ్రాజ్య సరిహద్దులను గుర్తింపుమనిన బాగుండును.

భూగోళము : ఇందుగల V వ నెంబరు ప్రశ్నలో నాల్గు ప్రశ్నలు యిమిడియున్నవి. ఆహార కొరత, తన్నివారణగూర్చి విపులముగా వ్రాయవలసి యుండును. గానయిందుగూర్చి ఏర్పరచినమార్కులు మొత్తము పైకాలము, సరిపోవు 2 vi వ నెంబరు ప్రశ్నలో మరల హిందూదేశపు స్కెచ్ మ్యాపును గీయుమనుట విద్యార్థులకు మరింత భీతికల్గించినది స్కెచ్ మ్యాపును వేయలేనంత మాత్రమున 15 (5+10) మార్కులను పోగొట్టు కొనవలెను గదా! అచ్చుమ్యాపు సప్లయిచేయక పోవుటవలన యనర్థము కల్గినది మిగిలిన ప్రశ్నలు కొంతబాగున్నవి.


సివిక్సు : ప్రతి నిధులు యెన్నుకొనబడు చున్న సంస్థలనుటలోను, గ్రామములకుపయోగకరముగానున్న గవర్నమెంటు డిపార్టుమెంట్లనుటలోను, విద్యార్థుల నేకులు తికమకలు చెందియున్నారు అయినప్పటికి చరిత్ర.భూగోళముల కంటె యీ ప్రశ్నలు మేలయినవచ్చును. మొత్తంపై II వ ప్రశ్నపత్రం (చరిత్ర, భూగోళము, సివిక్సు) విద్యార్థుల దృష్టిలో మూచిన కష్టముగనేయున్నది. ప్రభుత్వోద్యోగులు ఇందుగూర్చి ఉదారతను చూపింతురని విశ్వసించుచున్నాను.

III. గణితము : ఇందు ప్రశ్నలన్నియు సులభతరముగనున్నవి. అందులో 3, 4, 5 ప్రశ్నలు తరగతి ప్రమాణమునకు తగ్గియున్నవనియే చెప్పవచ్చును. 7 నుండి 11 నెంబర్లుగల ప్రశ్నలు తరగతికి తగియున్నవి. పైరెండు ప్రశ్నపత్రములకంటె యిది మిక్కిలి బాగున్నదని చెప్పిన అతిశయోక్తి కానేరదు. సాధారణముగా పెక్కు విద్యార్థులకు భీతిని కల్గించి, అపజయమునకు కారణమగు చుండినట్టి గణిత పత్రమును యీ సంవత్సరం—విద్యార్థులకు ధైర్యోత్సాహములు కల్గించి, పరీక్షలో పెక్కుర జయము గాంచునట్లు సమస్యలను యిచ్చిన మహనీయులు వందనీయులు.

వందేమాతరమ్ !

వేణమ్మపేట,
10—4—1952.

యమ్. వేంకటారావు పట్నాయక్
సెకండరీ గ్రేడు



'చిరంజీవి'

సింహము - చిట్టెలుక

నిదురపోయెడి తనసింహ నెక్కి యాడు
చిట్టెలుక ప్రాణమును గాచె సింహ [illegible]
సింహ మొకనాడు వలలోన చిక్కు [illegible]
చూచి వల త్రెంచి ప్రాణము గాచె నెలుక.

ఆవు - పులి

పులికి [illegible] మాటను [illegible]
[illegible] దూడకు పాల [illegible]
మరలి వచ్చి భుజింప - [illegible]
నావు గని [illegible] - [illegible] పులి.

బ్రాహ్మణుడు - దొంగలు

[illegible]
సద్ది [illegible]
వనమున చోరులనువారలు నటించి నమ్మ
నిక్కమును నేనె నిజము—వారు నెక్కి—రెగిరి—

గొల్లపిల్లవాడు - పులి

'నన్ను పులి' యనుచు నూరకే పలుమారు గొల్ల
వాడు కేకలు వేయించబడిన కాపు
[illegible] నిజముగ పులివచ్చి [illegible]
[illegible] కావరు మోసమనుచు—

హరిశ్చంద్రుడు

సత్యమునకును శ్రీ హరిశ్చంద్ర విభుడు
రాజ్యమును కోలుపడి రమణిని సుతు
[illegible]
[illegible]
[illegible]

[illegible] మార్గాలు

([illegible])

౧. ఓ పిల్లలారా! - [illegible]
రండి—[illegible]!! ఓ!!
౨. అ - అనే [illegible]
౩. ఆ - అనే [illegible]
౪. ఈ - అనే [illegible]
౫. ఊ - అనే [illegible]
౬. [illegible] - అనే [illegible]
౭. [illegible] - [illegible]
౮. అః - [illegible] రండి
[illegible] - [illegible]!! ఓ!!
[illegible]
[illegible]!! ఓ!!

రచన :-[illegible]

విద్యార్థుల వినయవిధేయతలు

బడిపంతుళ్లు భావిపౌరుల సృష్టికర్తలు; బాలబాలికల బాల్యదశ అను బాటలో విజ్ఞానపు వెలుగులు; విశిష్టమైన విద్యాదానముచేయు పవిత్రమైన ప్రదాతలు - అను స్తుతివాక్యముల ప్రకటింపని పత్రికలంటూ లేవు. ఘోషించు గ్రంథములకు కొఱతయే లేదు. పై ప్రసిద్ధవాక్యములంత వ్యాప్తికి వచ్చుటకు తగిన దృష్టాంతములు లేకపోలేదు. లేనిదే వివేకానందస్వామి నామమును సార్థకపరచుకొను విజ్ఞానియై యుండునా? గాంధీ సత్యాహింస మహాసిద్ధాంతములతో మహాత్ముయను నామాంతరము కల్గియుండునా? పండిట్ నెహ్రూ ప్రపంచప్రఖ్యాతి పొందే ప్రతిభ కల్గియుండునా? ఒక్కమాటలో ముగింనాలంటే సర్వదేశ నాయకులు, సమస్త వైజ్ఞానికులు, సకల సంఘసంస్కర్తలు, ఈ గురువరుల గురుతరపు చలువవల్లనే ఉన్నతికి వచ్చినారనవచ్చును.

కాని భారతమాతయాశించినది ఒక్క నెహ్రూనే కాదు. ఒక్క గాంధీనే కాదు. సకల భారతీయులు గాంధీ నెహ్రూలుగా తయారుకావలయునని కోరుకొంటూయుంది. ఆనాడే భారతజనని తన సంతతి వలన శాంతి సౌభాగ్యములుకల్గి సంతృప్తి నొందగలదు. ఆ సుదినముననే సర్వత్ర సుహృద్భావము కలకలలాడుచుండును. ఆపర్వదినముననే భారతావని అన్నిరాజ్యములమధ్య అగ్రస్థానమలంకరించి ఆదర్శ జ్యోతియై అలరారగలదు. ఆ సదవకాశమును సాధించడానికి సోపానముల స్థాపించవలసినవారీ స్వజ్ఞులైన గురుపుంగవులే. అనగా బాలబాలికలకు విజ్ఞానవివేకములు కల్గించి, ప్రజ్ఞావంతులుగా పైకి తీసికొనరావలసిన బాధ్యత బండిపంతుళ్ళ దన్నమాట.

నేటి విద్యార్థిలోకమున కావలసిన తెలివితేటలకు తక్కువలేదు, కాని వినయవిధేయతలు మృగ్యమైనవి. విజ్ఞానములేని ప్రజ్ఞ, క్రమశిక్షణలేని కత్తిసాము వంటిది. అట్టిది ప్రమాదముకూడ ఈ ప్రమాదమును తప్పించగలవారిలో నుపాధ్యాయులు ప్రముఖపాత్ర వహించవలసియున్నది. వారు కొన్ని విశిష్టలక్షణములు కలియుండిననే ఆపాత్రను చక్కగ నిర్వహింపగలరు, బాలుర క్రమశిక్షణ యానమునకు పాఠశాలను రాజబాటగా సరిదిద్దినగాని బాలురను చక్కగ విద్య నభ్యసింప జేయజాలరు.

అందులకై ప్రధానోపాధ్యాయుని మొదలుకొని అక్షరాభ్యాసము చేయించు అధ్యాపకునివఱకు ఏకోన్ముఖముగా పాటుపడవలయును పాఠశాల పరిపాలన, విద్యాబోధన, మున్నగు పనులలో వారివారి పనులను నిర్వర్తించుకొనుచు, ఆదర్శ వేష భాషా ప్రవర్తనాదులతో మెలగుచుండవలయును.

సహోపాధ్యాయులకొక సలహా.

'Obedience alone gives the right to Command' అన్నట్లు సహోపాధ్యాయులు పాఠశాల శాసనముల శిరసావహించి, ప్రధానోపాధ్యాయులపొకడను పాటించుచు, మార్గదర్శకులుగానుండిన, విద్యార్థులు వారంతటవారే తమ యుపాధ్యాయుల పట్ల విధేయతతో చరింతురు. కాదేని అవిధేయతతో ఆచరించు అధ్యాపకులను అర్భకులు అనుసరించుట వారి సహజాతము కావున వారి అవినీతుల కాధారము అయ్యవార్లేయని అంగీకరింపక తప్పదు. కావున సహోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల కార్యక్రమావళికి తోడ్పడుచు, బడిపనలపట్ల బాధ్యత వహించుట ప్రథమ లక్ష్యముగా నెంచవలెను.

పాఠశాల ప్రఖ్యాతిని నినుగడింపజేయు ప్రతిభను కల్గియుండవలయును. ప్రధానోపాధ్యాయులు తన ప్రతిభతోడు సహోపాధ్యాయుల సాహాయ్యము పొందినగాని పై కార్యమును నెరవేర్పలేడు. వారియెడల సుహృద్భావముతో మెలగినప్పుడే వారి సహకార, సానుభూతులను పొందుటకు వీలగును. ఇందులోనే యుపాధ్యాయుని నుపేక్షించినను ఉపజననము నుదాహరించినట్లగును. సహోపాధ్యాయులపట్ల సర్వదా-సన్నిధానసోదరభావమును ప్రస్ఫుటము చేయుచుండవలెను. ఇంగ లను జాతిమత వర్ణభేదములుగాని, యెక్కువ హోదా తక్కువహోదాయను వైమనస్యముగాని, ప్రతిబంధకములుగా నడ్డుపడరాదు. వివిధోపాధ్యాయులు వేర్వేరు మనోవృత్తులు కల్గియుండగా పలువురొక్క ప్రధానోపాధ్యాయుల ప్రవృత్తి ప్రకారమే ప్రవర్తించవలెనన్న కష్టతమము. ఆ విషయముపై విచారింపక, తన కధికారమున్నది కదా యని అందరు తన అడుగు జాడలనే అనుసరించవలెనను, ఆర్భాటముచేయుట వలనగాని, అందులకు అనవసర ప్రయత్నములు చేయుట వలనగాని, ఫలితముండబోదు. సరికదా! కొన్ని

ప్రావిడెంటు ఫండురూల్సు

(1952 ఏప్రిల్ నెల తరువాయి)

తరుమాదారు : కొండ్రెడ్డి సూర్యప్రకాశం

9 (బి) 1 చందాదార్లు తపాలాఫీసు 5 సంవత్సరముల రొఖ్ఖపుసర్టిఫికెట్లలో వారిబాకీ నిలువమొత్తము నుండి వారి డిపాజిట్ల సొమ్ములోని కొంతభాగమును గాని, లేక పూర్తి మొత్తమునుగాని, పోస్టు ఆఫీసు సేవింగ్సుబ్యాంకులో నిలువ చేయుటకు అనుమతింపబడుచున్నారు. కాని ఒక చందాదారు దాచుకొన్న క్యాషు సర్టిఫికెట్ల మొత్తము విలువ (అనగా ఒక్క చందాదారుయొక్కగా . జాయింటు చందాదారుయొక్కగాని, లేక యిద్దరి క్కగాని, కలిపిన మొత్తం విలువ) రు 10000-0-0 లకు మించరాదు. ఈ మొత్తము పదివేల రూపాయలసొమ్ము పోస్టు ఆఫీసు సేవింగ్సుబ్యాంకుసొమ్ములో తనబాకీక్రిందవుంచుకొనుటకు వేరేకొన్న మొత్తము అయినను సరే-లేక-యితర త్రాసంపాదించిన మొత్తము-లేక-యీ రెంటివలన వచ్చిన మొత్తముఅయి యుండవచ్చును.

ii. పై మాదిరిగా సొమ్ము నిలువ చేసుకొనుటకు కోరెడి నిలవదారు జిల్లా విద్యా శాఖాధికారి లేక విద్యాశాఖాధికారిణికి ధరఖాస్తు పంపుకొనవలయును సదరు దరఖాస్తు తాను పనిచేయుచున్న విద్యాలయముయొక్క కరస్పాండెంటు ద్వారా పంపుచు, తనదరఖాస్తు రోజున తనప్యాసుబుక్కులో వ్రాయబడిన ప్రకారము తన బాకీ నిలువ మొత్తమునుగూడ వ్రాసి, ప్యాసుబుక్కుతో సహాపంపవలయును. మరిరెండు దరఖాస్తులుగూడ పంపవలెను.

(3౮ వ పేజీ తరువాయి)

యెడల బెట్టుబెడియునేమో! కావున ప్రధానోపాధ్యాయులు వారి వారి సహజాతముల గుర్తించి సమయానుకూలంగా, సమయస్ఫూర్తితో, సహోపాధ్యాయుల శాసించుచు, సత్కరించుచు, పాఠశాల కార్యక్రమమును కొనసాగించుకొని పోవుచుండవలెను.

ఒక సహోపాధ్యాయు డేకారణముచేతనైన బడిపద్ధతుల ధిక్కరించిన పట్ల సామమార్గమున నాతని చక్కదిద్దుటకు ప్రయత్నించవలెను. ప్రధానోపాధ్యాయులు. అంతియేకాని పైయధికార్లకు రిపోర్టులు పంపుటవలన ఆతని క్రోధాగ్నికి రగుల్గొల్పి, అనైక్యతకు, అంతః కలహములకు, అదను కల్పించుట తప్ప సత్ఫలిత ముండబోదు. మీదుమిక్కిలి ప్రధానోపాధ్యాయుల అసమర్థత విద్యార్థులయెదుట బహిర్గతమై వారిలో నిర్లక్ష్యము, అవిధేయత లంకురింప జేసినవారగుదురు.

మఱికొందరుపాధ్యాయులు వ్యక్తిగతద్వేషములను పాఠశాలపనులలో ప్రవేశపెట్టి తర్జన భర్జనలు జరుపుకొనుచు, పాఠశాలాభివృద్ధికి నిరోధకశక్తులుగా తయారగుచుండుట సహజమైపోయినది. అట్టివారు కేవలము కడుపుకక్కుర్తికై యుద్యోగముచేయుచున్నారనే చెప్పవలెను వారిని బాలబాలికల బాగోగులు కోరువారని గణించుట గర్హనీయమేమో! అట్టివారు విద్యార్థులకు మార్గదర్శకులగుదురా?

కావున ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు, యేకోదరులవోలె మెలగుచు పాఠశాల పురోభివృద్ధికి, తద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి, పురోగమించుచుండిన యెడల వారి సుగుణసంపదకు ఆదర్శనిధియై అలరారగలరు. అట్టిసమయముననే బాలబాలికలలో వినయవిధేయతలు, దయాదాక్షిణ్యములు, ఔచితి-ఐక్యతలు నెలకొని, వివేకులు కాగలరు. ఆ సుదినముననే గురువులు సార్థక నామధేయులు కాగలరు.

బి. పి. రామచంద్రారెడ్డి – చదుం,

అందుకొకటి (ఎ) చందాదారుకోరిన ప్రకారము క్యాషు సర్టిఫికెట్లలో నిలువచేయుటకును; రెండవది (బి) సేవింగ్సుబ్యాంకులోని తన డిపాజిట్లనుండి అవసరమైన మొత్తమును తీసుకొనుటకును; గలరెండు దరఖాస్తులు నింపిపంపవలయును. రెండు దరఖాస్తుల విషయములోను అనుమతింప బడిన ఫారములనే ఉపయోగించవలెను. పోస్టుఆఫీసు క్యాషు సర్టిఫికెట్లు కొనుటకొరకు ప్రతిసారి చందాదారు జిల్లావిద్యాశాఖాధికారి లేక అధికారిణికి దరఖాస్తు చేయవలెను. అట్టి అధికారికి యీ దిగువ వ్రాసిన ప్రకారము ఒక ధృవ ప్రతికను నింపవలెను. అందు

1. తనయొక్కగాని, తనజాయింటుదారుయొక్కగాని, విడిగాగాని, యిద్దరికికలిపిన మొత్తముగాని, సర్టిఫికెట్లు కొనినపిదప నిలువయగు మొత్తము రు 10000-0-0 లకు మించదనిన్ని-

2. దరఖాస్తున్నూ ధ్రువ పత్రికయున్నూ తపాలాఫీసు క్యాషుసర్టిఫికెట్టు నిబంధనలున్న శాసనము ఇండియాగవర్నమెంటు వారికిని, మధ్యగల ఆధారభూతమై యుండును అనిన్ని-ఉండును.

3. జిల్లా విద్యాశాఖాధికారి లేక అధికారిణి చందాదారుయొక్క-డిపాజిటుసొమ్ము సర్టిఫికెట్లు కొనుటకు సరిపోయియున్నట్లు తృప్తిపడిన పిదపపైన వ్రాసిన రెండు దరఖాస్తులపైన అనుమతించినట్లు సంతకము చేయును. పిదప జిల్లా విద్యాశాఖాధికారి లేక అధికారిణికి సర్టిఫికెట్లును పంపుమని పోస్టుమాష్టరును కోరుచు, సంబంధించిన పోష్టుమాష్టరుకు ప్యాసుబుక్కుతో సహాపంపించి వేయును.

ఎవరి తరపున ఆ సర్టిఫికెట్లు కొనబడినవో ఆ టీచరుయొక్క పేరుమీద అవివ్రాయబడియుండును. మరిన్ని ఆ జిల్లా విద్యాశాఖాధికారి లేక అధికారిణియొక్క వద్దలో ఆ సర్టిఫికెట్లు ఉండును ఆ యధికారులే ట్రాన్సుఫరుచేయునట్టిన్ని పూర్తిగా యిచ్చివేయునట్టిన్ని, హక్కుకలిగి యుందురు

సర్టిఫికెట్లు పొందిన ఉపాధ్యాయునిపేరు తరువాత కొనబడిన క్యాషుసర్టిఫికెట్లయొక్క ముఖభాగమున స్పష్టముగా ఇంకుసిరాతో యీ దిగువ ప్రకారము వ్రాయబడవలెను.

పేరు (ఉపాధ్యాయహోల్డరు)


"జిల్లా విద్యాశాఖాధికారికి లేక అధికారిణికి అతనియొక్కగాని, ఆమెయొక్కగాని, సంతకమైన పిదప లేక జిల్లావిద్యాశాఖాధికారి లేక అధికారిణి అనుమతింప బడిన సంతకమైన పిదప, ఆ టీచరు హోల్డరుకు సొమ్ము చెల్లింపబడవచ్చును.

4 జిల్లా విద్యాశాఖాధికారి లేక అధికారిణి, తాము యీసర్టిఫికెట్లు అందుకొనినపిదప యివ్వబడు సర్టిఫికెట్లయొక్క నెంబరున్ను, డినామినేషనున్ను, యివ్వబడు తేదీయున్ను, గుర్తించి స్కూలు కరస్పాండెంటుకు ముందుగా తెలియచేయుదురు పిదప అందుకు సంబంధించిన ట్రెజరీ ఆఫీసరుకు జాగ్రత్త చేయుటకుగాను పంపించివేయుదురు.

షరా:—రాజధాని ముఖ్యపట్టణములో మాత్రము పోస్టుఆఫీసుకు క్యాషుసర్టిఫికెట్లు జాగ్రత్తగా భద్రపరుచు నిమిత్తము ఇండియా రిజర్వుబ్యాంకు వారికి పంపించి వేయుదురు.

5, 5 సవంత్సరముల కాలపరిమితి పూర్తియగుటకు రెండునెలలు ముందుగనే జిల్లా విద్యాశాఖాధికారికి దరఖాస్తు చేయుపూచీ చందాదారుమీదనే ఉన్నది. అందుపైని వారు క్యాషుసర్టిఫికెట్ల సొమ్ము మొత్తమును తేల్చి చందాదారుయొక్క అకౌంటులో కలిపివేసిన క్రొత్త సర్టిఫికెట్లు తిరిగి కొనవలసినదని హెచ్చరించుటకై తగిన ఏర్పాట్లుచేయుదురు.

(సశేషము వచ్చే నెలలో)



౧. ఎనిమిదవ తరగతి పబ్లికు పరీక్ష ప్రశ్నలు

ఆర్యా!

ఈ వత్సరము ఏప్రిలు నెలలో జరిగిన ఎనిమిదవ తరగతి బహిరంగ (Public) పరీక్ష ప్రశ్న పత్రములు చూచితిని. తెలుగు పత్రిక చూడగా నాశ్చర్యము పుట్టినది. కడు జాగరూకత వహించి బోధించిన తెలుగు పండితులకు విభ్రాంతి గలిగించెను. ప్రశ్నావళిలో వాసికగా సంవత్సరముల తరబడి నిచ్చుచున్న కోరుకొనుట (Choice) కవకాశమియ్యలేదు. సూటియగు ముఖ్యమగు ప్రశ్నలకు తావేలేదు. "తేజితబాణహస్తు" అను పద్యము రానివారు సహితము దాని తాత్పర్యము వ్రాయగలరు. కాని కొందరు బాలురకీ భాగ్యము లభింపదాయెను, ఆదే పద్యము వ్రాసి, దాని తాత్పర్యము నడుగుటలో పద్యము చూడకనే తాత్పర్యము నెట్లు గ్రహింపగలరు? "క్షయరోగ" మను నిర్దిష్ట పాఠములో ప్రధానము గాని రోగబీజముగూర్చి ప్రశ్నింపబడుట శోచనీయము. ఇట్లే "ఉత్తమమాతయను మంచి యుపన్యాసమున స్త్రీలలోగల విద్యాభావమువలన గలుగు అనర్థములనుగూర్చి వ్రాయమనుటలో విశిష్టత గానరాదు. మరియు కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగము గారి స్త్రీవిద్యకు, విద్యావతులగు స్త్రీలగూర్చి గల ఆశయములకు సుత్తిదెబ్బ పెట్టబడినదనుట నిక్కము. భర్తృహరి పద్యభావములు క్రొత్తపోకడలతో ప్రశ్నింపబడెను. సందర్భములగూర్చి యడుగబడు నారవ ప్రశ్న నొక్క శ్రీరామానందగిరి కథనుండియే మూడును గ్రహింపబడుటలో ప్రత్యేకత గానరాదు. బంగారుపండ్లు" అను పద్యకథయొక్క నీతికి "నిర్దిష్టమగు జవాబులేదు. ఆ నీతినిగూర్చి యెవరికి తెలియునో తెలిసిన వారు వ్రాయవచ్చునుకదా! ఇక కడపటి ప్రశ్నయగు వ్యాసరచనగూర్చి యీయబడు సమస్యలు తరగతి ప్రమాణమునకు మించియున్నవనుట నిర్వివాదముకదా! ఆహారపుకొరత, ఎన్నికల సమస్యలు, క్రీడోత్సవవర్ణనలు, ఒకదానికి వేరొకటి మించు వ్యాసములలో నిక యీ విద్యార్థులు దేనినిగూర్చియని వ్రాయగలరు. నిజముగ నన్నియు కొరకబడని కొయ్యలేగదా! మొత్తముపైని పరీక్షపత్రము పెక్కుమంది విద్యార్థులు పరీక్ష తప్పగలరనే ఆశయములతో నీయబడినట్లు స్పష్టముగ దోచుచున్నది.

ఇక చరిత్ర, భూగోళము, మరియు లోకజ్ఞానము విషయములందలి ప్రశ్నల పత్రికను వీక్షించెదము. ఇదే తొలిసారిగా పటములగీయుటకు సంబంధించు ప్రశ్నలీయబడెను. పత్రిక సామాన్యజ్ఞానము (General Knowledge) పై నాధారపడియున్నది. కొన్ని విషయనిర్ణయమునకు ప్రాముఖ్యము గానరాదు.

గణితములో మూడవలెక్క యుక్తితో కూడియున్నది. B నాలుగు సంవత్సరములు పెద్దగ జీవించెనను ఉద్దేశముతో వాస్తవముగ B పెద్దయని బాలురు పొరపడుటకు చోటిచ్చియున్నది. కడపటి రెండు లెక్కలు (10 మరియు 11 లెక్కలు) తరగతి అంతస్తునకు మించియున్నట్లు చూపట్టుచున్నవి. 10 వ లెక్కలో కలితిపాలు అమ్మకము ఖరీదునకు సమానముగా జవాబులో మంచిపాలు కొన్నవెల వచ్చినప్పుడు చాలమంది బాలురకు సందేహము దయించిన లెక్కను సైతము కొట్టివేసిరి. ఎట్లయిన లెక్కల పై పరీక్ష పత్రము సామాన్యముగు సుముఖత జూపుచునేయున్నది.

గుత్తావిల్లి,
౨౮-4-52.

ఎస్. వి. నాయుడు,
కార్యదర్శి,
బోధక సంఘము.

౨. శ్రీ గాడిచెర్లగారిని కౌన్సిల్‌కు నామినేట్ చేయాలి

వయోజన విద్యాబోధకులకు విజ్ఞప్తి

మహాశయులారా !

ఆంధ్రదేశములో సుప్రసిద్ధులైన రాజకీయవేత్తలు, ఆర్థిక వేత్తలు, సంఘసంస్కర్తలు, మున్నగు వారెందరోగలరు. అట్టివారిలో శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారొకరు. భారత స్వాతంత్ర్య పోరాటాల్లోనేమి, ఆంధ్రరాష్ట్రోద్యమంలోనేమి, చిరకాలంగా పాల్గొని ప్రజాసేవ చేస్తున్నారు. షష్టిపూర్తి అయినాకూడ రాత్రింబగళ్లనక వయోజన విద్యాప్రచారంలోను; గ్రంధాల యోద్యమంలోను, పనుగులిడుతూ సేవచేస్తూన్నారుకూడ.

మనరాష్ట్రప్రభుత్వం గతనాలుగేండ్లుగా వయోజన విద్యావ్యాప్తికి లక్షలకొలది రూపాయలు ఖర్చుపెట్టి రాష్ట్రములో నిరక్షరాస్యతాపిశాచిని పారదోలేందుకు తీవ్రకృషి సల్పుచున్నది.

మనవయోజన విద్యాప్రణాళికను సాఫల్యం చేయుటకు మదరాసుప్రభుత్వం శ్రీ గాడిచెర్లగారిని గౌరవ వయోజనవిద్య ఆర్గనైజరుగా నియమించి వారి సహాయ సహకారాలను పొందుచున్నది.

అంతే గాకుండా ఈ వృద్ధాప్యంలోకూడ అహరహం ఆంధ్రమహాసభ అధ్యక్షుని హోదాలో, కరువు కాటకాలతో బాధపడుతూవుండే సోదర రాయలసీమ క్షామపీడితులను ఆదుకొనేందుకు నిధి సేకరణకుకూడ కృషిసల్పుతూ వున్నారు.

గ్రంధాలయాలు, వయోజనవిద్య, వీటికిగాను మన ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టాలు నిర్మించి, రాష్ట్రమంతటా ఒక నిర్దుష్టమైన ప్రణాళిక ప్రకారం కొనసాగిస్తున్నది. కాన ఈ ప్రణాళికలు జయప్రదం కావలెనంటే సమర్థులైనవారు, అనుభవశాలులైనవారు, కొందరు ప్రతినిధులు కౌన్సిల్‌లో వుండడం అత్యవసరం. మనహక్కులు, కోర్కెలు, మున్నగునవి ఈడేర్చుకొనేందుకుకూడ వుండడం మరీ అవుసరం.

కాన వయోజన విద్యాప్రచారకులు, బోధకులు, భారత రాజ్యాంగం 171 (3) (ఇ) సూత్రం అయిదవ నిబంధన ప్రకారం వయోజన విద్యాప్రచారంలోను, నిర్మాణకార్య క్రమంలోన, ప్రత్యేకమైన అనుభవాన్ని పొందిన శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు గారిని, మదరాసు కౌన్సిల్‌కు నామినేట్ చేయునట్లు శ్రీ మదరాసు గవర్నరుగారిని కోరుతూ తీర్మానాలు, విజ్ఞప్తులు, పంపాలని యీ లేఖద్వారా వేడుచున్నాను.

—శీలా వెంకటప్ప.

౩. ఉపాధ్యాయ సోదరులకు విజ్ఞప్తి

ఆర్యా !

మన ఉపాధ్యాయబృందము ఎట్టిపనిని చేయలేనంత నిరుత్సాహబృందమని ఎన్నడును అనుకొనరాదు. "గడ్డివెంటికలు సహితము వెంటిగా ఏర్పడి మదపుటేనుగును బంధించును" అను మాట మరువరాదు. మీలోమీరే ఆలోచించుకొనిన "ఔను" అని సమాధానమువచ్చును. ఉపాధ్యాయులు, మేనేజర్లు, ఎన్నిఘోషలు జరిపిన ప్రభుత్వము పెడచెవిని పెట్టినది. చూడండి. మేనేజర్లు రు. 8-0-0 లు ఇవ్వలేమని, యితర ఆదాయములులేవని, మొరపెట్టుకొనిన ప్రభుత్వము అనేకమార్పులుచేసి, నేటివరకు ఏ విధముగాను ప్రభుత్వము యిచ్చేపద్ధతి తేల్చలేక పోయినది. పైగా 3-0-0 లు, మీద మేనేజిమెంటు గ్రాంటులు యిస్తామని నమ్మించి, యివ్వకపోవుట విచారణీయము. ప్రభుత్వదృష్టి విమర్శనాశక్తులకే విశదమగును. మనము్ఱెయినింగు అయివుండి, సర్వీసు



నూతన విద్యావిధానములో విద్యావిహారములకు ప్రత్యేకస్థాన మొసంగబడినది. విద్యార్థులు తరగతి నాలుగుగోడలమధ్య కూర్చుండి, జ్ఞానార్జన చేయుట కెక్కువ యవకాశముండదనియు, విహారములు కూడ విద్యాభివృద్ధికి కొంతవరకు తోడ్పడుననియు, బడిలో నేర్చిన విషయములు విహారముల వలన వృద్ధిపొందు ననియు, అందుచే విద్యార్థులను సమీపప్రాంతములకు విహారములకు గొంపోయి, పెక్కువిషయము లుపాధ్యాయులు బోధించవలెననుతలంపుతో విద్యావేత్తలు నూతనవిద్యా విధానములో యీ విహారములకు ప్రాముఖ్య మొసంగిరి.

అయితే యీ విద్యావిహారములు చేయుటలో ఉపాధ్యాయు లెట్టి శ్రద్ధవహింపవలెను? విహార స్థలము లెట్టివై యుండవలెను? విహార కార్యక్రమ విధాన మెట్లేర్పరచుకొనవలెను? మొదలగు ప్రశ్న లుదయింప వచ్చును.

విహారములు చేయుటయం దుపాధ్యాయులుకూడ నుత్సాహము చూపవలెను. ప్రతి ఉపాధ్యాయుడు తనతరగతి పిల్లలను 2, 3 జట్లుగ విభజించి, ప్రతి జట్టున కొకనాయకుని (Leader) నియమించవలెను. ప్రతివిద్యార్థియు విహారస్థలమున తానుగమనించిన విషయములు వ్రాసికొనుటకొక పుస్తకము, పెన్సిలును కలిగియుండవలెను. తానువిహారస్థలమున సేకరించిన వస్తువుల తెచ్చుటకొక సంచినికూడ తేవలెను. ముఖ్యముగ ప్రతి యుపాధ్యాయుడును తనతరగతి పిల్లలను విహారములకు తీసుకొని వెళ్ళుటకుముందు, విద్యార్థుల తల్లిదండ్రుల యనుమతిని తీసుకోవలెనను విషయము మరువరాదు. విద్యార్థులను విహారస్థలములకు తీసుకొని

---

౭౨ వ పేజీ తరువాయి

చేస్తూవుండినకూడ మనకు అదనపు క్వాలిఫికేషను కావాలంటోంది ప్రభుత్వము. సంగీతము ఫస్టుఎయిడ్, స్పిన్నింగ్, ఏవో 7 లేక 8 చెప్పి, వాటిలో ఏ ఒకటియైనా ట్రెయినింగు అయి తీరవలెను. లేనిచో అయిదురూపాయలు జీతమువిూద తీసివేస్తామని అందోళనచేస్తోంది. ఉపాధ్యాయులు జీవితములు గడుపుట దుర్లభమనుకుంటే ఇది ఒకటి తెచ్చిపెట్టింది ప్రభుత్వము. సౌకర్యములు కలుగజేయుట లేనేలేదు. పైగాయిది! ట్రెయినింగు అయినపుడే ఈ అదనపు క్వాలిఫికేషను, ట్రెయినింగులో ప్రభుత్వమే యిచ్చివుంటే బాగుండును. ఉపాధ్యాయుని జీవితాంతమువరకు ఈ ట్రెయినింగులతో కాలము గడపవలసిందేనా!

ఉపాధ్యాయ ట్రెయినింగు అయి, సర్వీసు పూర్తికాగానే స్కూలుఫయినల్ అవసరములేకుండా, లోయరుగ్రేడ్ వారిని హయ్యరుగ్రేడు పరీక్షకు ఎట్లుపంపిరో అట్లే హయ్యరుగ్రేడు వారిని స్కూలుఫయినలుపరీక్షకు కూర్చుండుట అవసరములేకుండా సెకండరీగ్రేడు పరీక్షకు కూర్చొనుటకు అర్హత కలిగించవలసినదిగా ప్రభుత్వమును కోరుటకై ఉపాధ్యాయ సోదరులకు యిందు మూలముగా తెలియజేయుడ మైనది.

కొర్లపాటి వారిపాలెం,
అమలాపురం వెస్టురేంజి,
ది 1—5—52

మంత్రిప్రగడ. వెంకటచలం - టీచరు,
భారతీ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల.

వెళ్ళునపుడును, అచటివస్తువుల విద్యార్థులకు చూపునపుడును, తిరిగివారిని పాఠశాలకు తీసుకొనివచ్చునపుడును, ఉపాధ్యాయుడు బహుజాగ్రత్తగా యుండవలెను.

ప్రారంభ పాఠశాలలలోని పిల్లలు 12 సం.ల లోపు వయస్సుగలవారుగ నుందురు. కనుక విహారములకు వెళ్ళుప్రదేశములు విద్యార్థులు సులభముగా వెళ్ళదగిన దూరములో నుండవలెను. అనగా ఒకటి, రెండు మైళ్ళలోపు దూరముగ నుండవలెను. మరియు విహారప్రదేశము చారిత్రాత్మికముగగాని, భూగోళ సంబంధముగగాని, ప్రకృతి పరిశీలనా పాఠ్యబోధనకు సంబంధించిగాని, బోధంచుట కనుకూలమైనప్రదేశమై యుండవలెను. అనగా పాఠశాలలో బోధించిన విషయములను విహార ప్రదేశమున విద్యార్థులకు ప్రత్యక్షముగజూపి, జ్ఞానాభివృద్ధి చేయవలెను. ఉదా:—పాఠశాలలో విద్యార్థి విజయనగరము, రాజమహేంద్రవరము, కొండపల్లి, అమరావతి, అజంతా, మొదలగు ప్రదేశములనుగూర్చి చదివి యుండును. ప్రత్యక్షముగ అట్టిప్రదేశములజూచుటచే విద్యార్థి దృక్పథము విశాలమగును. మరియు అచటి కొండలు, గుహలు, పురాతనదేవాలయములు, కట్టడములు, శిథిలములు, నాణెములు, శిల్పచాతుర్యము, సాంఘిక, ఆర్థిక, రాజకీయపరిస్థితులు, మున్నగువానిని గూర్చి బోధింపవచ్చును. ఇట్లు నేర్చిన జ్ఞానము చిరస్థాయిగ నుండును. ఇట్టివిషయముల గ్రహించుటచే విద్యార్థికి చరిత్ర జ్ఞానము పెంపొందును. విద్యార్థి భూగోళపాఠములలో నదులు, పర్వతములు, లోయలు, అడవులు, మైదానములు, సముద్రము, శీతోష్ణస్థితి, వర్షపాతము, మొదలైన యంశములను నేర్చుకొనుచున్నాడు. నదినిగూర్చి నేర్చిన జ్ఞానము సమీపమునగల నదివద్దకు తీసుకొనిపోవుటచే విస్తరించును. లేక వర్షము వెలిసిన పిమ్మట ఊరిబయటకు పిల్లలను తీసుకొని వెళ్ళి వాననీరు పల్లపుప్రదేశములకు పోవువిధము, మన్నుమేటవేయువిధము తెల్పును. నీరు పాయలుగచీలి వివిధప్రదేశముల కెట్లు పోవుచున్నదో ఆ విధముగనే నదులు మైదానములగుండా సముద్రమును చేరుచున్నవని బోధంపవలెను. ఇట్లే పర్వతములు, గనులు, శీతోష్ణస్థితి, వర్షపాతము మొదలైన విషయములనుకూడ విద్యా విహారముల మూలమున బోధంపవచ్చును.

ప్రకృతి పరిశీలనా పాఠములో (Nature-study) రెండవతరగతి విద్యార్థి అరటిచెట్టును గూర్చి నేర్చుకొందము. బడితోటలోని అరటిచెట్టు వద్దకుగాని, లేక అరటిచెట్టు సమీపప్రదేశమునకుగాని, తీసుకొనివెళ్ళి, దానిని విద్యార్థులచే పరిశీలింపజేసి, అందలి ప్రతిభాగమును గూర్చియు, వాటి యుపయోగములను గూర్చియు, బోధించిన పాఠము సుబోధకమై విద్యార్థి సులభముగ గ్రహించును. ఇట్లే వానపాము. సీతాకోకచిలుక, మొదలగుజీవులను గూర్చియు, ఆ యా ప్రాంతపు పైరుపంటలు, పలు రకములైన చెట్లు, వానిఆకులు, పూవులు, పండ్లు, చెట్టుబెండు, మొదలగుభాగములను గూర్చియు, పూలమొక్కలు మొక్కలనంటుకట్టు పద్ధతి యిట్టి విషయముల గూర్చి వీలైనచో బడితోటలోను, లేనిచో విహారములకు తీసుకొనిపోయియు, బోధించుట శ్రేయస్కరము.

కేవల మీ విషయములేగాక పోస్టాఫీసు, రైల్వే స్టేషను, కర్మాగారము, మొదలగు ప్రదేశములకుకూడ తిసుకొని వెళ్ళి, ఆయావిషయ పరిజ్ఞానము కలుగజేయవలెను. పల్లెటూరి విద్యార్థులను పట్టణములకు గొంపోయి, రైల్వేస్టేషను, పోస్టాఫీసు, సినిమాహాలు, కర్మాగారము, ఆనకట్ట, మొదలగువిషయములను, పట్టణవిద్యార్థులను పల్లెటూళ్ళకు తీసుకొనివెళ్ళి పైరుపంటలు, పూలతోటలు, ఫలవృక్షములు, జంతువులు, అడవులు, పర్వతములు, లోయలు, సెలయేళ్ళు, మొదలైనవిషయములను బోధించిన విద్యార్థుల మనోవికాసము కలుగును.

పిల్లలను విద్యావిహారములకు తీసికొని పోవుటవలన లాభములు:—(1) పిల్లలు ప్రత్యక్షముగ ఆయావస్తువులను చూచియు, పరిశీలించియు జ్ఞానార్జన చేయుదురుగాన సక్రమమైన జ్ఞానాభివృద్ధియగును. (2) విద్యార్థులు విహారస్థలమునకు పోవునపుడును, తిరిగి యింటికి వచ్చునపుడును, క్రమశిక్షణయందుండి ఒక నాయకు ననుసరింతురు. ఈయలవాటుచే భావిజీవితములో ఒక నాయకునకు లోబడి యుండవలెనను విషయము నేర్తురు. (3) ఐకమత్యముతో వ్యవహరింతురుగాన సాంఘిక సమత్వమేర్పడును. (4) విద్యార్థి విహారమునకు పోవునపుడును, తిరిగి యింటికి వచ్చునపుడును, మార్గమధ్యమందు తనకు లభ్యమైన [illegible]ములైన, చిత్రవిచిత్రములైన వస్తువులు, నాణెములు, అనేకవిధములైన రాళ్ళు, [illegible] లైన [illegible] యును సేకరించి, పాఠశాల వస్తుప్రదర్శనశాల (Museum)[illegible]

పద పూరణము

రెండేసి అక్షరములను చేర్చి, ప్రక్కన సూచింపబడిన అర్థములకు సరిపోవునట్లు ఈ క్రింది పదములను పూరింపుడు.

విద్యార్థులు మాత్రమే ఈ పదములను పూరించి పంపవలెను. రెండు తప్పులకు మించకుండ చక్కగా పూరించి పంపినవారిపేర్లు వచ్చే సంచికలో ప్రకటింపబడును. అయితే అట్టి విద్యార్థులు మా పత్రికకు చందాదారులై యుండవలెను. లేదా రెండు అణాల తపాలా బిళ్ళలు విధిగా పంపవలెను. లేకున్న వారిపేర్లు ప్రకటింపబడవు.

సరియైన సమాధానములు వచ్చేనెల సంచికలో ప్రకటింపబడగలవు.

పదములు	అర్థములు	పదములు	అర్థములు
1. క — — ము	పద్మము	6. క — — ము	పావురము
2. క — — ము	పాపము	7. క — — ము	పాత్ర
3. క — — ము	గ్రామాధికారి	8. క — — ము	మోసము
4. క — — ము	పోట్లాట	9. క — — ము	తాబేలు
5. క — — ము	బంగారము	10. క — — ము	గట్టి

కూర్పరి : శ్రీ కొప్పిశెట్టి వేంకటరెడ్డి.

వివేక ప్రశ్నలు

అక్షరములు నాల్గు 'హాస్తికి' పేరౌను ;
ఆదివర్ణముడుప నగును 'కణ్ణ ;'
మొదలు చివర చెఱుప నది 'మాల'కర్థమౌ:
అట్టిపదముఁ దెల్పు డార్యులార ! ౧

శ్రీ చీకటి సూర్యనారాయణ, వేచలపువానిపాలెం.

అక్షరంబులునాలుగొప్పనునాకరాజుకటారి
కెన్,లక్షణంబుగ మధ్యరెండును వాలిభార్య
కుఁజెల్లుగా, సాక్షిరెండవయక్షరంబునుచక్క
త్రుంపగ బాణమౌ, దీక్షతో పరికించి
తెల్పుడు దీనియర్థము చక్కగా. ౨

శ్రీ ఆర్. గోపాలరాజు, టీచరు - అలమండ.

---

౨౨ వ పేజీ తరువాయి

Museaum) యం దలంకరింపవచ్చును. (5) ఇట్టి సమయములందు విద్యార్థులు పరస్పరముగను, విద్యార్థు లుపాధ్యాయునితోను, సంభాషించునపు డున్నతమైన భాషాశైలి పట్టుపడును. (6) విద్యార్థులచే విహార కార్యక్రమములగూర్చి వ్యాసములు వ్రాయించుటచేగూడ భాషాజ్ఞాన మభివృద్ధి కాగలదు. (7) విహారప్రదేశమునకు విద్యార్థులు నడచివెళ్లుదురు గాన నిర్మల వాయువునుపీల్చుట కవకాశముండును. (8) వివిధవిషయముల నేర్చుటచే మానసికాభివృద్ధియు, విహారప్రదేశములకు నడచి వెళ్ళివచ్చుటచే శారీరకాభివృద్ధియునై విద్యార్థిమనస్సు సంపూర్ణవికాస మొందును. (9) విద్యార్థులు తాము విహారస్థలములందు చూచిన వస్తువుల చిత్రించుటచే చిత్రలేఖనలో నేర్పు సంపాదించుటకు వీలగును.

శ్రీ పూలపల్లి నైనాచార్యులు

ఏప్రిల్ నెల చిత్రప్రశ్నలు

(1952 సం॥రపు ఏప్రిల్ నెల సంచికలో ప్రకటింపబడిన)

వి వే క ప్ర శ్న లు

అను చిత్రప్రశ్నలకు జవాబులు

౧. వసుమతి — ౨. అమరావతి

*   *   *

చందా నెం.	రెండుప్రశ్నలకు సరియైన జవాబులు పంపినవారు
231	పూలపల్లి నైనాచార్యులుగారు, హెడ్మాష్టరు-వైకుంఠలక్ష్మీపురం
248	మంతెన సూర్యనారాయణగారు - ఓడచీపురుపల్లి
477	యల్. కృష్ణమూర్తిగారు - టీచరుమేనేజరు - మోసూరు
304	కౌశిన ఆదినారాయణరావుగారు - విద్యార్థి-గరులియా - పశ్చిమ బెంగాల్
486	కేగులవలస సత్యనారాయణగారు - మేనేజరు - గ్రారాజా చీపురుపల్లి
111	దుంప రామమూర్తిగారు - టీచరు - చింతపల్లి పేట
631	లోచర్ల సింహాచలంగారు — టీచరు - తూరుమావుడి
703	అరసాడ శ్రీరాములుగారు - టీచరుమేనేజరు - పణుకువలస
270	భోగాపురపు సీతారామస్వామిగారు - హెడ్మాష్టరు - కొట్టిశ
571	భాసూరు సత్యనారాయణ పట్నాయక్‌గారు - హెడ్మాష్టరు - ఆవలంగి
575	త్యాడరాజ గోపాలరావుగారు - మేనేజరు - పనసపెద్దికోనవలస
318	క. పెంచలయ్యగారు - టీచరు - చుట్టుగుంటపల్లె
108	యం. గంగాధరంశెట్టిగారు - టీచరు - నల్లచెరువుపల్లె
525	క. రామన్నగారు - రిటైర్డుటీచరు - కోడుమూరు
526	పి. అప్పారావు పట్నాయక్ గారు - టీచరుమేనేజరు - రావిపల్లి
872	దోశల తిమ్మిశెట్టిగారు - టీచరు - కింతలవానిపేట
264	అణివిళ్ళ బ్రదర్సు - టీచర్లు - మెరకచామవరము
337	అమరపు సత్యనారాయణగారు - టీచరు - పాములవలస
458	అల్లంరాజు సూర్యారావుగారు - హెడ్మాష్టరు - శృంగవరము
521	అల్లంరాజు బంగారంగారు - టీచరు - కొంతంగి
46	కేగిడి సత్యనారాయణగారు - మేనేజరు - కోటిపాం
420	అల్లూరి అప్పలరాజుగారు - టీచరు - వెలిచ్రు
828	యం. వేంకట్రావు పట్నాయక్ గారు - హెడ్మాష్టరు - వేణమ్మపేట
544	వేమూరి సుబ్రహ్మణ్యదీక్షితులుగారు - టీచరు - చోడవరం
654	యం. నారాయణమూర్తిగారు - టీచరు - వీరవాసరం
423	యం. శ్రీరాములుగారు - హెడ్మాష్టరు - దేవరాపల్లి

ఉపాధ్యాయుడు

శ్రీ పాచాగ్నుల లక్ష్మీనారాయణ.

[ఉపాధ్యాయుడు అను పదము చెవిని పడగనే, పల్లెటూళ్ళో బడిపంతులు అనే భావం సాధారణంగా అందరికి స్ఫురించుతుంది. అయితే ఆ బడిపంతులుపదవికి, విజ్ఞానానికి, ఆకృతికి, వ్యక్తికి, నాటికి నేటికి ఎంతో భేదం కనిపిస్తుంటుంది. దాన్నే ఈ వ్యాసంలో చర్చించాలని నా తలంపు.]

పూర్వం ఒక మహానుభావుడు చెప్పినట్లు కవి స్వతఃగా ఎట్లు జన్మించునో, అటులనే ఉపాధ్యాయుడుగూడ జన్మతః ఉపాధ్యాయుడుగనే పుట్టుతాడని జెప్పకోవచ్చు. నాటిరోజుల్లో ఉపాధ్యాయుడనే వ్యక్తి పల్లెపట్టులలో ప్రశాంతంగా జీవితము గడపుచు అందరకు తానై; అందరు తనవాళ్ళయి ఆదరాభిమానములు మాత్రమే గాక అర్థసంపాదనలోగూడ అసామాన్యుడుగా ఉంటుండేవాడు. అందుకొరకే—

"గురువు, పురోహితుండు. తమకుం గడుగూర్చెడు అయ్యవారు; ఈ వరుసను పెద్దపేరున నవారితమా యశ మందుకొన్న ఆ నరుడు"—అని చెప్పవలసివచ్చింది—అట్టివాడు నేడు పల్లెప్రాంతములలో ఎట్లు మనుచున్నాడని సూత్రప్రాయంగా చెప్పవలసివస్తే "అనామకుండగుచు, ఆకట స్రుక్కుచు; చిక్కి శల్యమై; పరువు ప్రతిఫలం దొరగి పాల్పడజూచెడు నాత్మహత్యకున్" అనే నగ్నసత్యాన్ని ప్రకటించవలెనంటే బాష్పములు రాల్చని వ్యక్తులుండరు.

అయితే అట్టి బడిపంతులు విజ్ఞానవిషయమునుగూర్చి ఆలోచిస్తే; అన్నివిషయాల్లో అతడు అందెవేసినచెయ్యి. ఆర్థికవిషయాల్లోగాని; వాస్తువిషయాల్లోగాని; వైద్యసలహాలల్లోగాని; వైదికవిషయాల్లోగాని; పౌరాణికంగాగాని; అతడు "అంబుధిని ఆపోశన పట్టిన అగస్త్యుడే" గ్రామజీవితం గడపే పౌరులకు; అతడు చేయలేని సేవ; చెప్పలేని సలహా; లేవంటే అతిశయోక్తిగాదు. అతడు స్వార్థరహితుడు. తన పుత్రు డెట్టివాడో, లోకుల బిడ్డలుగూడ అట్టివారే అతనికి,

౨౬ వ పేజీ తరువాయి

687 డి. సత్యనారాయణమూర్తి పట్నాయక్ గారు - సంయుక్తకార్యదర్శి - ఆర్. టి. యూనియన్ - పెద్దాపురం
288 రావెల వెంకటసుబ్బారావుగారు - టీచరుమేనేజరు రావెల
96 ఆర్. సుబ్రహ్మణ్యంగారు - టీచరు గంగలకుర్తి అగ్రహారం
695 కలిదిండి సత్యనారాయణరాజుగారు - టీచరు - మొయిద
566 బగ్గాం సింహాచలంగారు - టీచరుమేనేజరు - పాతబగ్గా
269 పల్లస్వామినాయుడుగారు - హెడ్మాస్టరు - గొలుగువలస
642 కొప్పిశెట్టి వెంకటరెడ్డిగారు - టీచరుమేనేజరు - గంగలకుర్రు
683 అవధానం వేంకటరామయ్యగారు - హంస

మొదటి ప్రశ్నలకు మాత్రమే—

609 ఆర్. దివాకరరాజుగారు - టీచరుమేనేజరు - శేగాటిపల్లి
9 వేదుల అప్పారావుగారు - బూర్జ

అందుకనే అతని ప్రజ్ఞనుగూర్చి చెప్పేటప్పుడు, "కానులు, కాలగిద్దలును కంఠతరావలె; పెద్దఎక్కములు మానములన్నీ త్రాగు జలప్రాయము వానికి" అని చెప్పవలసివచ్చింది. నేటి పంతుళ్ళుగా బ్రతికే వ్యక్తులకు, 'హరిశ్చంద్రుడు' అని వ్రాయవలసివస్తే తప్పులుపోయ్యేవాళ్ళు గలరని చెప్పవలసివచ్చినందుకు సోదరోపాధ్యాయులు నాపై గినియకుందురుగాక. అట్టి లోపము అచ్చటచ్చట గల వ్యక్తులలో ఉండబట్టే మొత్తము సంఘమంతా అపహాస్యములకు అనాదరణలకు, పాల్పడవలసివచ్చింది. అది ఉపాధ్యాయవృత్తి నవలంబించినసోదరులకే దురదృష్టము - లజ్జాకరము.


ఇంతటి ప్రజ్ఞ, ఉదారభావము, ఉన్నతాశయము కలిగిన వ్యక్తి రాబడినిగురించి చర్చించవలెనంటే వాని యిల్లు నిత్యకల్యాణము పచ్చతోరణముగా ఉండేదంటే; ఊహాగానముమాత్రమే కాదు. ముందుగాసినకాయ; కవ్వము పెట్టపొయ్యేరోజు గడ్డపెరుగు; తొలిరోజు జున్నపాలు; కళ్ళములోనుండివచ్చి క్రొత్త ధాన్యము ముందుగా వాని గడప దాటవలసివచ్చేది. తన దేవిడిలో తయారుకాబడే ప్రతి విద్యార్థి అతని వృత్తి ననుసరించి అన్నివిధాలా పరిపూర్ణసహాయంచేయటంలో బహు కుటుంబీకుడైన బడిపంతులుకు కానీఖర్చు లేకుండా గ్రాసవాసోదైన్య మెరుగకుండా ఒకరికిపెట్టి తానుతిని బ్రతకకలిగిన బంగారు కాలమది. కాని నేడో ? పాశ్చాత్యవిద్యాపరిశ్రమవల్ల తన విజ్ఞానమును కోల్పోయి పట్నపువాసనలచే పారమార్థికచింతమరచి, అంట ముట్టరాని కాకిమై, రెంటికి చెడిన రేవడిమై, సర్కారువారిచ్చు స్వల్పజీతము వలన గ్రామమందు లభ్యమయ్యే కనికరమునుగూడ పోగొట్టుకొని బ్రతక లేక-చావ లేక జీవించుచున్నాడు బడిపంతులు. అందుకనే, "చాలీచాలని కూటిబత్తెమునకున్ సర్కారువారేదొ, నా, కేలంబెట్టిరి కాకితాలివిగో బాకీ తీర్తురనా ? ఉద్దెలన్ గోలల్మాన్పుదునా ? తుదంగనని నీకోసంబు చల్లార్తునా ? వేలా ? వందల ? కట్టబెట్టుటకు న న్వేడంగదే ఆకలీ !" అని వాపోయాడు.

పట్నవాసాల్లో వీనిగోడు పట్టించుకొనేవాడే లేడు. ఉపన్యాసాలతో ఉత్తుత్తి సానుభూతి చూపించేవారేగాని, వీనికి ముట్టే స్వల్పజీతముతో ఈవ్యక్తి ఎటుల సంసారయాత్ర చేయుచున్నాడనిగాని, సామాన్యముగా అందరికుండే అభిరుచులు, కష్టసుఖాలు. రోగబాధలు, ఈ వ్యక్తికికూడా ఉండునని ఊహించేవారుగాని, మబ్బుక్రింద కనుపించడంలేదు.

ఇక పల్లెపట్టులలో ఇతన్ని పలుకరించేవారేలేరు. మాట్లాడితే "సర్కారువారి జీతం సాలదంటయ్యా" అనేవారేగాని కష్టమునకు తగిన ప్రతిఫలం ఇతనికి ముట్టుతున్నదా ? లేదా ! అని ఆలోచించేవారే లేరు.

మరి ప్రభుత్వముమాటో అంటే ? అడ్డమైన ప్రతిపనికి వీరి నుపయోగించుకొని, "కుష్ఠ ప్రియూలు శూన్యహస్తాలు" అన్నట్లు "భావిభారతపౌరులను తయారుచేసియు, పరమపవిత్రులైన పరమహంసలు మీ"రని పొగడుతూ ఉంటుంది.

ఇప్పటికే ఈ వ్యాసము కడు దీర్ఘమైనదని తోచినందున ప్రస్తుతము విరమించి ఇంకొకపర్యాయము ఉపాధ్యాయుని సాధక బాధకములనుగురించి చర్చించెదను.



ట్రయినింగు సమస్య

కేంద్రప్రభుత్వమేమి, రాష్ట్రప్రభుత్వాలేమి, విద్యావ్యాప్తికోసం ఎంతోగనో పాటు పడుచున్నవి. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి ప్రజానీకంలో విద్యాభిలాష హెచ్చింది. విద్యావిషయకంగా దానధర్మాలు చేసేందుకు సంపన్నులెందరెందరో ముందుకు వస్తున్నారు. పట్టణాలల్లోనే కాక పల్లెసీమల్లోకూడ మాధ్యమిక-ఉన్నత పాఠశాలలూ, కళాశాలలూ, పోటాపోటీలతో స్థాపింపబడుచున్నవి. ప్రతిసంవత్సరము ప్రతి జిల్లాలోను క్రొత్తపాఠశాలలు ఆవిర్భవిస్తూన్నవి. ప్రభుత్వము గూడ-విద్యావ్యాప్తిని కోరుచున్నది కనుక-అడిగిన దే తడవుగ అనుమతియిస్తున్నది. ఇది యెంతైన సంతోషింపదగిన విషయమే. కాని ఒక్క-ప్రధానలోపము మాత్రంజరుగుచున్నది.

ఒకవంక ప్రాథమికవిద్యావ్యాప్తి,మరొక వంక వయోజనవిద్యా ప్రచారం,పరుగులతో సాగుతున్న ఈతరుణంలో పంతుళ్ళ కొఱత యెక్కువగా ఏర్పడుతున్నది. ప్రాథమిక, వయోజనవిద్యా రంగాలల్లో పని చేయుటానికి సుశిక్షితులైన బోధకులు కావలసినంతమంది లభించటం లేదని ప్రభుత్వమే చెప్తున్నది. ఇక సెకండరీ స్కూళ్ళలో పంతుళ్ళకొఱతి చెప్పటానికే వీలులేదు. క్రొత్తగా తెఱచినస్కూళ్ళలో ఈకొఱత చాలా ఎక్కువగా ఉన్నది. నిజం చెప్పవలసివస్తే కొన్ని స్కూళ్ళలో ఏడాది పొడుగునా ఆయా విషయాలు బోధించే పంతుళ్ళులభించక ఉన్నవారితోనే "అయినదంటే అయినదన్నట్లు" పనిసాగి పోతున్నది. ఇందువల్లసరియైన విద్యాబోధన జరుగక పోవటం, పరీక్షా ఫలితాలు చాలసన్నగిల్లటం, తల్లిదండ్రులు-విద్యార్థులు-చదువు చక్కగా సాగటం లేదని గోలపెట్టడం, జరుగుతున్నవి. ప్రభుత్వయాజమాన్యాన నిర్వహింపబడే పాఠశాలల్లోకూడ ఈకొఱత కనిపిస్తున్నది. ఒక జిల్లాలోని గవర్నమెంటు ట్రయినింగు పాఠశాలలోనే కడచిన జనవరినెల చివరి వఱకు ఆయా ప్రత్యేక విషయాలుబోధించే బోధకులే లేరని, ఒక్క-హెడ్మాష్టరే అన్ని విషయాలు చూచుకోవలసి వచ్చినదనీ, అందువల్ల శిక్షణ చాలదెబ్బ తిన్నదనీ, మాకు రిపోర్టులు వచ్చినవి.

దీన్నిబట్టి చూడ బోధకుల కొఱత యెక్కువగా నున్నట్లు స్పష్టమగుచున్నది. అయితే యీకొఱత యెందువల్ల ఏర్పడినది? దీనిని తీర్చుటెట్లు? అనుసమస్యలే విచారణీయములు.


మన దేశంలో చాలినంతమంది విద్యావంతులు లేక పోలేదు. కాని ఉపాధ్యాయవృత్తికి ఎక్కువ మంది ఆశపడుటలేదు. అందుకు ప్రధాన కారణాలు ఈ ఉపాధ్యాయవృత్తి

గౌరవప్రదంగాను, లాభదాయకంగాను, ఉండకపోవడమే. అయినప్పటికి వేరే జీవనోపాధి లభింపనివారు ఈవృత్తికి తలలొగ్గుతున్నారు. కాని అట్టివారికి ట్రయినింగు సమస్య కొఱకరాని కొయ్యగా పరిణమించింది. హయ్యరుగ్రేడు, సెకండరీగ్రేడు, బి. యిడి. ట్రయినింగుల కోసం ప్రతిసంవత్సరమూ ఎన్నోవందలమంది దరఖాస్తులు పెట్టుకొంటున్నారు.

కాని వారిలోసీట్లు లభించేది ఏకొద్దిమందికోమాత్రమే. అసలేయీవృత్తిపట్లనిరసన భావం ప్రబలిన యీరోజుల్లోఆదరఖాస్తులు పెట్టుకొన్న వారందరికీ సీట్లు లభించక పోతే యీకొఱత యెట్లు తీరుతుంది? ఏకవంక పంతుళ్ళకొఱత అని చెప్పతూ కోరినవారికెల్లా ట్రయినింగుకు సీట్లు ఇవ్వకుండా రిస్ట్రిక్టు చేయుటలో ప్రభుత్వం యొక్క అభిప్రాయమేమిటో బోధపడటం లేదు.

ఇదే మాదిరిగా ట్రయినింగు సీట్లను తగ్గించవేస్తేయీకొఱత యెప్పటికినీతీరదు. ఇందువల్ల విద్యావ్యాప్తి చక్కగా సాగదు. కొన్ని పాఠశాలలే మూయవలసి వస్తుందేమో? కాబట్టి విద్యావ్యాప్తిని కాంక్షించేప్రభుత్వం తదనుగుణంగా వలసినన్ని ట్రయినింగు కేంద్రాలను రాష్ట్రమంతట స్థాపించి, అడిగిన వారికందరికి సీట్లుఇచ్చి, యీకొఱతను శీఘ్రకాలంలో తీర్పగలదని ఆశిస్తున్నాము.

ఈ ట్రయినింగు సమస్యయింకనూ అపరిష్కృతంగా నిలిచి పోతే అన్నిరంగాల లోను విద్యాప్రచారం దెబ్బతినగలదనీ పరీక్షాఫలితాలు చాల సన్నగిలిపోగలవనీ, ప్రభుత్వానికి మామనవి. —సంపాదకుడు.



సోమేశ్వరం :

సోమేశ్వరం కేంద్రోపాధ్యాయ సంఘ తృతీయవార్షికోత్సవము ది 26-4-1952 సం॥ తేదీన శ్రీ R. V. సుబ్బారావు చౌదరి M. L C. గారి అధ్యక్షతను సోమేశ్వరం బోర్డుపాఠశాలలో జరుపబడెను. సభాప్రారంభమున అల్పాహారవిందు జరుపబడెను. దైవప్రార్థన జరుపబడినపిమ్మట అధ్యక్షులకు స్వాగత పత్రము సమర్పింపబడెను. అధ్యక్షులు ఉపాధ్యాయుల స్థితిగతులను వృద్ధిచేయుటకు ప్రభుత్వము తప్పక కృషిచేయగలదనియు, ఉపాధ్యాయులుగూడ దేశాభ్యుదయముకొరకు పాటుపడుచు తమ విధ్యుక్తధర్మములను సక్రమముగా నిర్వర్తించవలెననియు, హితవొసగిరి. సంఘ కార్యదర్శి ఎ నారాయణాచారిగారు వార్షిక నివేదిక చదివిరి రామచంద్రపురం ఈస్టురేంజి సీనియరు డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీ కె. జి. రామమూర్తిగారు బేసిక్ విద్యావిధానమును గురించియు, ఉపాధ్యాయుల విధ్యుక్తధర్మములను గురించియు, ఉపన్యసించిరి. పలువురు బాలబాలికలచే నాటకములు, విచిత్రవేషములు, మొదలగు వినోదప్రదర్శనములు జరుపబడెను. ఉపాధ్యాయులు పలురకముల చేతిపనులు, బోధనోపకరణములు, ప్రదర్శించిరి. వార్షికోత్సవములలో పాల్గొనిన బాలబాలికలకు తూర్పుగోదావరిజిల్లా బోర్డుసభ్యులు శ్రీ యం, రామారెడ్డిగారు బహుమతులు పంచిపెట్టిరి. అనంతరము కార్యదర్శి సభకు విచ్చేసిన పెద్దలకు వందనములర్పించిరి. జాతీయ గీతముతో సభ జయప్రదముగా ముగిసినది,

అంగర నారాయణాచారి,
సెక్రటరీ.

భీమవరం :

19-4-52 వ తేదిని శ్రీ యన్. సుందరరావుగారి అధ్యక్షతను ఎయిడెడ్ టీచర్సుయూనియను భీమవరంతాలూకా భీమవరంలో సమావేశమయ్యెను.

తీర్మానములు

1. జూన్ నెలలో మహాజనసభ జరిపించుటకు
2 మహాజనసభాధ్యక్షులుగా గౌ॥ విద్యాశాఖామాత్యులవారిని ఆహ్వానించుటకు
3. ఈజిల్లాలోని అందరు M L. A లను ఆహ్వానించుటకు
4. ఈస్టు, వెస్టురేంజి డిప్యూటీ ఇనస్పెక్టర్లను పూర్తిసహాయము చేయవలసినదిగా కోరుటకు
5. మహాజనసభాకార్యక్రమములను, నిర్విఘ్నముగా నిర్వహించుటకై తగుసలహాలు యిచ్చుటకు, చందాలు వసూలుచేయుటకు, అధ్యక్ష, కార్యదర్శులకు తగుసహాయము చేయుటకు ఈ దిగువ సభ్యులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటుచేయుటకు, తీర్మానించడమైనది.

1. శ్రీ టి. డేవిడ్ 2. శ్రీ పి. సత్యనారాయణమూర్తి 3. శ్రీ టి. కొరినీలియస్
4. శ్రీ కె. లూయీ. 5. శ్రీ యమ్. రామయ్య

పై తీర్మానములన్నియూ ఏకగ్రీవామోదము పొందెను.

ఎ. రామమూర్తి, సెక్రటరీ.

తిరువూరుతాలూకా ప్రాథమికోపాధ్యాయ తృతీయమహాసభ

కొండూరు ఏప్రిల్ 7:—తిరువూరుతాలూకా ప్రాథమికోపాధ్యాయ తృతీయ మహాసభ ఏప్రిల్ 6 వ తేదీన కొండూరు సి. యం. యస్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషను అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది.

తాలూకాలోని అన్నిసెంటర్లనుండి 80 మంది ప్రతినిధులు ప్రతినిధులసమావేశములో పాల్గొన్నారు.

తెనాలికాలేజి చరిత్రోపన్యాసకులు శ్రీ కొడాలి దామోదరయ్య, యం. ఎ. ఎల్. ఎల్. బి గారు మహాసభను ప్రారంభించారు.

ఈ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పేట రామారావుగారికి మహాసభలో సన్మానము జరుపబడి, సన్మానపత్రము సమర్పించబడింది. శ్రీ రామారావుగారు సన్మానపత్రమునకు సమాధానమిచ్చుచు, ప్రజలందరి హక్కులతోబాటు ఉపాధ్యాయ హక్కులకొరకు, అభివృద్ధికి శాసనసభలో పోరాడగలమని హామీనిచ్చారు.

ప్రభుత్వముయొక్క గత నిర్బంధవిధానమునకు గురియై అసువులుబాసిన - నిర్దోషులైన - కార్యకర్తలకు, జోహార్లు అర్పించుచు మొదటగా తీర్మానముచేయబడింది - ఉపాధ్యాయుని కనీసజీతము రూ 100-లకు మొదటిమెట్టుగా తక్షణము సెంట్రల్ పే కమీషన్‌జీతములు, అలవెన్సులు, వగయిరా అమలుజరుపాలని ది 1-4-50 నుండి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రూ 3- లను ప్రభుత్వమే యివ్వాలని, సస్పెన్షనులో పెట్టిన సర్టిఫికేట్లను పునరుద్ధరించి, ఉద్యోగములనుండి తొలగించినవారి ఉద్యోగములనివ్వాలని, ట్యూషన్లు చెప్పరాదని నిషేధించు జి. ఓ లను ఉపసంహరించుకోవాలని, శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారిని ప్రాథమికోపాధ్యాయ ప్రతినిధిగా మద్రాసు లెజిస్లేటివ్‌కౌన్సిలుగా నామినేటుచేయాలని, మొదలుగాగల తీర్మానములు మహాసభలో యేకగ్రీవముగా తీర్మానించబడినవి.

నూతనసంవత్సరమునకు శ్రీ జడ్. యేలియా శ్రీ బి. సంజీవరావుగారలు అధ్యక్ష కార్యదర్శులుగా 9 oందిలో గూడిన నూతన కార్యవర్గము ఎన్నుకొనబడింది

తేలప్రోలు,
7—4—52.

నాదెళ్ల సీతారామాచారి,
కార్యదర్శి,
కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం.

అమలాపురం :

అమలాపురం తాలూకా ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూలు టీచర్లయూనియన్ వర్కింగ్‌కమిటీ సమావేశము ది 30-3-52 తేదీ ఆదివారం పగలు 3 గంటలకు అమలాపురం శ్రీనివాస ఎయిడెడ్ స్కూలునందు మ॥రా॥శ్రీ పాలగుమ్మి రామమూర్తిగారి ఆధిపత్యమున జరుపబడి, యీ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

1 ఎయిడెడ్ పాఠశాలలో పనిచేయు టీచర్లకు మేనేజర్లు విధిగా రు 3-0-0 లు చొప్పున ప్రతినెల యివ్వవలయునన్న ఉత్తర్వులను రద్దుచేసి 1-4-1950 నుండి రు 3-0-0 లు చొప్పున ప్రభుత్వమే యివ్వవలసినదని కోరుచు, ఏకగ్రీవముగా ఆమోదించిరి.

2 మేనేజర్లు టీచర్లకు విధిగా రు 3-0-0 లు ప్రతినెల యిచ్చుచున్నట్లు చూపు రికార్డులను చూచి Satisfy (సేటిస్‌పై) కాకూడదని ప్రభుత్వమును కోరుచు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

3 ప్రతిటీచరుకు కనీసవేతనము రు 100-0-0 లు వుండాలనిన్ని, జీవనవ్యయం పెరుగుదలనుగురించి కరువుభత్యాలు పెంచాలనిన్ని, హాజరుకొరకు ఉపాధ్యాయులను బాధ్యులను చేసి యింక్రిమెంటు ఆపుదలలు, గ్రాంటుకోతలు, చేయరాదనిన్ని ప్రభుత్వమును కోరుచు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

4. హయ్యరుగ్రేడు ఉపాధ్యాయులు S. S. L. C. పూర్తిచేయగానే (Secondary) గ్రేడు పరీక్షకు హాజరుకాకుండా ఆసర్టిఫికేటును (Seeoudary) గ్రేడు సర్టిఫికెటుగా మార్చవలసినదిగాను లేక హయ్యరుగ్రేడు ఉపాధ్యాయుడు S S. L. C. పరీక్షతో నిమిత్తంలేకుండా నేరుగా Secondary గ్రేడు T. S. L. C పరీక్షకు హాజరగుటకున్ను - ఉపాధ్యాయులు ఉన్నతపరీక్షలకు హాజరగునప్పుడు పరీక్షరుసుముగాని, ఎగ్జంప్షన్ రుసుముగాని, చెల్లింపకుండా మినహాయింపులను గురించిన్ని కోరుచు, ఏకగ్రీవముగా ఆమోదించిరి

5 ప్రాథమికఎయిడెడ్డు ఉపాధ్యాయులకుకూడ తతిమ్మా ప్రభుత్వోద్యోగులవలె (Sick Leave) సంవత్సరమునకు అధమము ఒకనెల నిండు జీతబత్తెములతో ఇప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుచు, ఏకగ్రీవముగా ఆమోదించిరి

6. ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయులకు యరండు లీవు (Earned Leave) 45 రోజులకు మించిన మురిగిపోవుటచేత చాల కష్టములకు గురిఅగుచున్నారు. కావున 45 రోజులను 120 రోజులుగా పెంచమని ప్రభుత్వమును కోరుచు. ఏకగ్రీవముగా ఆమోదించిరి.

7. జనుపల్లె Higher ఎలిమెంటరీస్కూలు (Head master] గారయిన పాలగుమ్మిరామమూర్తి గారిని యీ యూనియన్ వర్కింగుకమిటీ సభ్యులుగా కోఆప్టు చేసుకొనుచు, ఏకగ్రీవముగా ఆమోదించిరి.

8. సభజయప్రదముగా జరుపబడెను. పాలకవర్గ సభ్యులుగాక యితర టీచర్లుకూడ చాలమంది హాజరయిరి.

అమలాపురం,
30—3—1952.

సి. నాగభూషణం,
శెక్రటరీ,
తాలూకా ఎయిడెడ్ టీచర్సు యూనియన్.

గూడూరు తాలూకా కాన్ఫరెన్సు

గూడూరుతాలూకా ప్రాథమికోపాధ్యాయ ద్వితీయవార్షికోత్సవ మహాసభ తే 3-5-52 దీన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఆంధ్రరాష్ట్ర ఎలిమెంటరీటీచర్సు ఫెడరేషన్ కార్యదర్శి M. L. C.) గారి అధ్యక్షతను జరిగెను. నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు సభను ప్రారభించిరి.

ప్రార్థనానంతరము కార్యదర్శి నివేదికను సమర్పించుచు 1947 కంటె యీనాడు ఉపాధ్యాయులు ఫెడరేషనును ఎక్కువగా గౌరవించుచున్నారు. ఫెడరేషన్‌తప్ప యితర మనకోర్కెలకై పోరాడుసంఘము మరొకటి లేదని ఉపాధ్యాయులందరు గుర్తించినారని నుడివిరి. తదుపరి జమాఖర్చులు ఆమోదింపబడెను.

జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. వాసుదేవరావుగారు సభను ప్రారంభించుచూ, ఉపాధ్యాయులు తమ న్యాయమైన కోర్కెలను సాధించుటకై న్యాయముగనే ఆందోళన చేయవలెనని నుడివిరి.

టి. సుబ్బయ్యగారు మాట్లాడుచూ ఉపాధ్యాయులందరు మరల నిర్మాణయుతంగా సంఘాలను నిర్మించి తమ న్యాయమైనకోర్కెలను గవర్నమెంటుచే గుర్తింపజేయునంతవరకు నిదురింపరాదని, అర్థాకలితో ఎంతకాలము యీ భారమైన జీవితము గడుపుటోయను నిరాశవీడి ఉత్సాహముతో జూన్ నెలాఖరు నాటికి అన్నితాలూకాసంఘ మహాసభలు జరిపి, జిల్లామహాసభ రాష్ట్రమహాసభకూడా జరుపవలెనని, కోరిరి.

శ్రీ రామకృష్ణయ్యగారు మాట్లాడుచూ మన ఫెడరేషన్ గవర్నమెంటును ఓడించి ఉపాధ్యాయులందరికి వాక్ సభాపత్రికా స్వాతంత్ర్యాని కల్గించింది. ఇదిఒక ప్రాథమికోపాధ్యాయులకేగాక సెకండరీ కాలేజి, ఉపాధ్యాయులకుగూడ వాక్, సభాపత్రికా స్వాతంత్ర్యాన్ని సాధించింది. మనఫెడరేషన్ విశాలమైన దృక్పథంతో ముందుకు పోవుచున్నది. యీ విజయమును మన ఆంధ్రోపాధ్యాయులేగాక ప్రపంచమందలి ఉపాధ్యాయులందరును తమ విజయముగా భావించుచున్నారు. చైనా, అమెరికా, ఫ్రాన్సులనుండిగూడ మనఫెడరేషన్‌ను అభినందించుచూ అనేక ఉత్తరమురములు వచ్చినవి యని నుడివిరి. ప్రభుత్వము అనుమతి పొందకుండానే రాష్ట్రవ్యాపితంగా మనం ఫెడరేషన్‌ను ఏర్పరచుకొన్నాము. గవర్నమెంటు దీనిని మొలకలోనే త్రుంచివేయాలని చూచింది కాని చివరకు లాభంలేక ఓడిపోయింది. 5 సంవత్సరములలో 5 ఖండముల మన్ననలను మన ఫెడరేషన్ పొందింది అని నుడివిరి.

రాబోవు బడ్జెటునాటికి మన కోర్కెలను మెమోరాండములద్వారా ప్రభుత్వమునకు తెలుపవలెను గనుక మీరందరు సంఘసభ్యులుగా చేరి సంఘాన్ని బలీయంగా తయారుచేయండని చెప్పుచూ ఉపన్యాసమును పూర్తిచేసిరి.

సెంట్రల్ పే కమీషన్‌వారు నిర్ణయించిన జీతములను ఉపాధ్యాయులందరికి వర్తింపజేయవలెననియు, మానేజిమెంట్లతో సంబంధములేకుండా ఉపాధ్యాయుల బిడ్డలందరికిన్ని ఉచిత విద్యాసౌకర్యములు కలిగించవలెననియున్ను, మొదలగు తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. తదుపరి నూతన కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు జరిగెను. తాలూకాఫెడరేషన్ అధ్యక్షులు కొండూరు వెంకటసుబ్బయ్యగారున్నూ, కార్యదర్శిగా సూర్పరాజు నరశింహారావుగారున్నూ, ఎన్నుకొనబడిరి. మరి 9 మంది కార్యనిర్వాహక వర్గపు సభ్యులుగా ఎన్నుకొనబడిరి. జాతీయగీతములతో జయప్రదముగా సభ ముగించబడెను.

ఇట్లు,
తాటి సుబ్బయ్య.
టీచరు.

గూడూరు,
ది 3—5—52.

పెంటపాడు !

ది 16-4-1952 తేదీన తాడేపల్లిగూడెం దక్షిణరేంజి ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుల ప్రథమ వార్షికోత్సవము పెంటపాడు ఉన్నతపాఠశాలభవనములో శ్రీ పసల సూర్యచంద్రరావు M. L. A గారి అధ్యక్షతను సాయంకాలము 4 గం, నుండి ప్రారంభింపబడి జయప్రదముగా జరుపబడెను.

శ్రీ దామెర్ల వెంకట్రావుపంతులు M. A. L. T., M. E. S(Retd)M.L.C.గారు ప్రధానోపన్యాసకులుగా సభను ప్రారభించిరి.

రేంజిపాఠశాల ఉపాధ్యాయులు పలువురు పురప్రముఖులు సభనలంకరించిరి. పెంటపాడుబోర్డు బాలికాపాఠశాల బాలికలచే దైవప్రార్థన జరుపబడెను. నూతన రాజ్యాంగచట్టప్రకారము రాష్ట్రశాసనసభలకు ఆలంపురం నియోజకవర్గమునుండి ఎన్నుకొనబడిన అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావుగారికిని, ఉపాధ్యాయ నియోజకవర్గమునుండి ఎన్నుకొనబడిన ప్రధానోపన్యాసకులు శ్రీ దామెర్ల వెంకట్రావు పంతులుగారికిని, రేంజి ఉపాధ్యాయులసంఘముల పక్షమున సన్మానపత్రములు సమర్పింపబడెను. రేంజి పరీక్షాధికారులైన శ్రీ పాలకోడేటి లక్ష్మీపతిపంతులు B. A. B. B. L. T. గారు అధ్యక్షులను, ఉపన్యాసకులను, సభకు ఎరుకపరచుచూ సభానిర్వాహణమునందుగల ప్రదానోద్దేశమునల విపులముగా వివరించిరి. ఉపాధ్యాయులప్రతిపత్తిని, ఆర్థికవ్యవస్థను, చక్కచేయు వివిధతీర్మానములను పెంటపాడు కార్యదర్శిగారు ప్రవేశపెట్టగా అందరిచే ఏకగ్రీవముగా ఆమోదించబడెను. తాలూకాబోర్డు ప్రాథమికఉపాధ్యాయ యూనియను పక్షమున శ్రీ పమ్మి కృష్ణమూర్తిగారును, తాలూకా ఎయిడెడుయూనియను పక్షమున అధ్యక్షుడు S. K. V. శేషావతారముగారును, సన్మానపత్రములు సమర్పించుచూ, అందుల ఉపాధ్యాయుల కష్టనిష్ఠురముల వివరించుచు; వాటిని తొలగించి ఉపాధ్యాయుల పరిస్థితిని చక్కజేయుటలో ఎక్కువకృషి చేయగలరనుఆశ ఉపాధ్యాయలోకమునకు గలదని వెల్లడించిరి. తదుపరి రేంజీఉపాధ్యాయులు శ్రీ M. సోమన్నశాస్త్రి, (2) శ్రీ D. అమ్మన్నశాస్త్రి, (3) శ్రీ K. నరసింహము, (4) శ్రీ D. విశ్వనాథము, (5) శ్రీ T. సత్యనారాయణ, (6) శ్రీ P. రామమూర్తిగార్లు ఉపాధ్యాయుల కష్టనిష్ఠురములను తమ అనుభవములను పురస్కరించుకొని ప్రాథమికవిద్యాభివృద్ధికి దోహదమొసంగు సూచనలతో ఉపన్యసించిరి హర్షధ్వానములమధ్య తమకు సమర్పించిన సన్మానపత్రములకు శ్రీ దామెర్ల వెంకట్రావుపంతులుగారు ఉచితసమాధానము నొసగుచూ, తాము వివిధ ఉపాధ్యాయ రంగములలో ప్రవేశించి ఎట్లు పనిచేసినదియు వివరించుచూ, తమజీవితాశయము ఉపాధ్యాయుల ప్రతిపత్తిని చక్కపరచి వారికి గురుస్థానము లభింపజేయుటయే యనియు, అందులకే ఉద్యోగము విరమించినప్పటికి విశ్రాంతి తీసికొనక యీ భారమును వహించితిననియు, అందులకు తగిన ఆర్థికస్తోమతు మనరాష్ట్రమునకు లేదనియు, దానిని అభివృద్ధిచేయుటకు ప్రతివారు తగిన కృషి చేసినప్పుడే మనకోర్కెలు నెరవేరగలవనియు, అందులకు తమశక్తివంచనలేక కృషిసలుపగలమనియు, గంభీరోపన్యాసములుగావించిరి. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసములో వివిధవిషయములపై సింహావలోక

*** మీ గోచార భావఫలాలు ***

15—5—1952 మొదలు 14—6—1952 వరకు

మేషరాశి : అశ్విని 4, భరణి 4, కృత్తిక 1 పాదములు. ఈ రాశివారికి ధనలాభం, ఉద్యోగము, యత్నకార్యసిద్ధి, దేహమందు ఉష్ణప్రకోపము, బంధుసమాగమము, చంచల మనస్సు.

వృషభరాశి : కృత్తిక 2, 3, 4, రోహిణి 4, మృగశిర 1, 2 పాదములు. దేహారోగ్యం, అధియోగము, తీర్థయాత్రా పర్యాలోచనం, మిత్రసందర్శన లాభాదికము.

మిథునరాశి : మృగశిర 3, 4, ఆర్ద్ర 4, పునర్వసు 1, 2, 3 పాదములు. శుభ పరంపర అభ్యుదయ సమాలోచన పరిష్కారములు, దైవభక్తి, పుణ్యకథాశ్రవణం, పవిత్ర గాథారచన, శీఘ్రశాపవచన సత్యత్వము, శత్రునాశనము, ఆరోగ్యము, భాగ్యము, భవిష్యల్లాభప్రాప్తి సూచనలు.

కర్కాటకరాశి : పునర్వసు 4వ పాదం, పుష్యమి 4, ఆశ్లేష 4. పాదములు విజయము, వీర్యధైర్యస్థైర్యములు, వాణిజ్య లాభములు.

---

౨౮ వ పేజీ తరువాయి

నము చేయుచు, ఉపాధ్యాయుల కోర్కెలఎడ తమకుగల ఆదరము వెల్లడించిరి అందులకు తగుకృషి సల్పగలమని వాగ్దానముచేసిరి. రేంజీజూనియర్ డిప్యూటీఇనస్పెక్టరు శ్రీ M. V. నారాయణరావుగారి వందనములతోను, జాతీయగీతముతోను, సభ సమాప్తిగావించబడెను. రేంజి విభజనజరిగిన తర్వాత యిట్టివార్షికోత్సవము జరుపుట కిదియే ప్రథమము. రేంజీపరీక్షాధికారులు శ్రీ లక్ష్మీపతిపంతులుగారి ఉత్సాహము, అనుభవము, ఆసక్తి, కార్యదీక్ష శ్రీ జూనియర్ డిప్యూటీ యినస్పెక్టరుగారియొక్కయు, రేంజీ ఉపాధ్యాయుల యొక్కయు, సంపూర్ణసహకారము యిందులకు కారణము. రేంజీలో సెంటరు కార్యదర్శులను, ప్రాథమికోన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులను, అధ్యక్షులకు ఉపన్యాసకులకు, శ్రీ ఇనస్పెక్టరు గారు ఎరుకపరచిరి.

ఇట్లు,
దర్భావిశ్వనాథం,
కార్యదర్శి.

నిడమర్రుసెంటరు,
17—4—1952.

8-5-1952 వతేదీ మధ్యాహ్నము 3 గంటలకు కొత్తపేట కేంద్రప్రాథమికోపాధ్యాయసంఘ

—అష్టమ వార్షికోత్సవము—

మా రేంజీస్కూళ్ల సీనియర్ డెప్యూటీ ఇనస్పెక్టరుగారగు శ్రీ జి. సత్యము. బి. ఎ. బి. యిడి గారి అధ్యక్షతను జరిగెను శ్రీ టి. తమ్మయ్యాచార్యులు బి. ఎ J. D. & స్కూల్సు. వారుకూడ వేదికల నలంకరించిరి. ఉపాధ్యాయులు విద్యాభిమానులు పలువురుదయచేసిరి. కార్యదర్శిచే 1951-52 సం॥రం॥ల తాలూకు ఆదాయవ్యయములు తెలుపబడెను. ఉపాధ్యాయుల ఆమోదమును పొందెను. అధికారులచే అప్రూవు కాబడెను.

నాటకప్రదర్శనములు, కవితాగానములు ప్రదర్శింపబడెను. అధ్యక్షులు వార్షికోత్సవములు జరుపుట వలన కలుగుఫలితములు, తెలుపుచు బడులయందుకూడ యీ విధముగా బాలబాలికలచే ప్రదర్శింపజేసి వారి తలిదండ్రులను ఆనందపరచుట అవసరమని తెలిపిరి.

కార్యదర్శిచే అభివందనములు అధ్యక్షులకు సభికులకు తెలుపబడెను. జనగణమనగీతముతో సభ ముగిసెను.

ANDHRA RASTRA PRARAMBHA VIDYA
Regd. M.N. 3766 Vol. 41. - No. 2

సింహరాశి : మఖ 4, పుబ్బ 4, ఉత్తర 1 వ పాదము ధనధాన్యాభివృద్ధి, లాభవిజయములు, విద్యార్థి వేదశాస్త్ర పాఠప్రవచనం, పురోభివృద్ధి సూచనలు.

కన్యారాశి : ఉత్తర 2, 3, 4, హస్త 4, చిత్త 1, 2 పాదములు రోగబాధ, ఋణపీడ, శత్రువృద్ధి, మిత్రసహాయం, నూతనవస్త్రప్రాప్తి.

తులారాశి : చిత్త 3, 4, స్వాతి 4, విశాఖ 1, 2, 3 పాదాలు జనవిరోధము, ధనాదాయము, విద్యాగోష్ఠి, తంత్రకార్యకరణము, ద్రవ్యవ్యయము.

వృశ్చికరాశి : విశాఖ 4 వ పాదము, అనూరాధ 4, జ్యేష్ఠ 4 పాదములు ఉష్ణబాధ, జయలాభములు, ప్రయాణము, దాయాదవిరోధములు, మానసికాందోళన, అధివ్యాధులు, వారాంతము మొదలు ఆఖరువరకు లాభములు.

ధనూరాశి : మూల 4, పూర్వాషాఢ 4, ఉత్తరాషాఢ 1 వ పాదం సంతానప్రాప్తి, సోదర లాభములు, పుణ్యగాథాశ్రవణం, వాహనప్రాప్తి, వాహనాత్పతనము, ఆడంబరవ్యయం.

మకరరాశి : ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణ 4 న్నూ, ధనిష్ఠ 1, 2 పాదములు శరీరమందు వాతపిత్త మేహాధిక్యము, వ్రణబాధ, సంతానసూచన, అహితవు, ఫలప్రాప్తి, బంధుదర్శనం, పరోపకారబుద్ధి.

కుంభరాశి : ధనిష్ఠ 3, 4, శతభిషం 4, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు ధనలాభం, శుభకార్యకరణము, నూతన గృహనిర్మాణ యత్నములు, మధురపదార్థ భోజనము, అరణ్యక సంచారం.

మీనరాశి : పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర 4, రేవతి 4 పాదములు ధనలాభం, వైరాగ్యము, బంధుగృహశుభకార్యప్రయాణం, మిత్రసహాయం, ఉద్యోగపదవీప్రాప్తి, సౌఖ్యము.

(ఈ సంవత్సరములో కార్తీకపౌర్ణమి అశ్వినీనక్షత్రముతో కలియుటవల్ల అక్కడక్కడ దేశములో ధూమకేతుసందర్శనము-గొప్పవారి (ప్రభుజన) పీడలు - మరణ పరిస్థితులు-నదీప్రవాహములు-నదులు పొంగుట-వ్యవసాయనష్టములు-జననాశనం-మొత్తం మీాద నవంబరు మొదలు 1958 మార్చి వరకు ప్రభువులకు, ప్రజలకు విరోధములేగాక యుద్ధప్రయత్నములుకూడ జరిగి ఎక్కువ అశాంతి ఏర్పడు సూచనలు గనబడుచున్నవి.)

దైవజ్ఞభూషణ, శిష్టరత్న : పండిత డి. యస్. యన్. శాస్త్రి.
పవరుపేట-ఏలూరు. (పశ్చిమగోదావరిజిల్లా)

dited by Sri M. Venkata Ratnam Garu, B A., & Printed and Published
by Sri E. Venkaiah Garu at his Pattabhirama Press, Eluru